



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 220 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట బుధవారం 15 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :220 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA WED 15 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి

- శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో ప్రమాదం
- బాయిలర్ ట్యూబ్‌లో పేలుడు
- 30 మందికి పైగా గాయాలు




పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని ఈ విద్యుత్ ప్లాంట్‌లో మధ్యాహ్నం బాయిలర్ మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

### ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు
- ఇది పార్టీలకు అతీతమైన, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని వెల్లడి
- ప్రధాని మోదీ సంకల్పాన్ని సమష్టిగా బలపరుద్దామని చంద్రబాబు విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ

మిగతా 2లో



## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

### జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎదు రయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయిం చాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని

మిగతా 2లో

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్

- రెడ్ బుక్ పేరుతో లోకేశ్ అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్న భరత్
- అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని వ్యాఖ్య
- జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయిస్తున్నారని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జయంతికి,

మిగతా 2లో

## క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

### టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ప్రారంభం
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏఐ, క్వాంటం నైపుణ్యాల్లో 45 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రణాళిక
- డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించనున్నట్లు వెల్లడి
- స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం టెస్ట్‌బెడ్‌లను అభివృద్ధి చేసినట్లు తెలిపిన ప్రభుత్వం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవం, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను రాష్ట్రంలో ఆవిష్కరించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్', గన్నవరంలోని మేధా టవర్స్‌లో '1క్యూ' పేరిట ఏర్పాటు చేసిన క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జాతికి అంకితం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్, క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, ధ్రువీకరించే సామర్థ్యం కలిగిన తొలి రాష్ట్రంగా అవతరించింది.

**రాష్ట్ర భవిష్యత్తుకు సరికొత్త దిశ.. దేశంలో తొలి క్వాంటం ఫెసిలిటీలు ప్రారంభం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మా ట్లాడుతూ, క్వాంటం సైన్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న వేళ, ప్రపంచ క్వాంటం దినోత్సవాన ఈ ఫెసిలిటీలను ప్రారంభించుకోవడం ద్వారా చరిత్ర సృష్టించామని అన్నారు. "విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతి నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేధా టవర్స్‌లో 1క్యూ క్వాంటం సిస్టమ్‌ను ఏర్పాటు చేశాం. ఈ టెస్ట్‌బెడ్‌లను పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నాం" అని తెలిపారు. భారత తొలి ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలకు, అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాందికర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్‌ప్యాడ్**

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత కీలకమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం. ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ అంతకన్నా ప్రధానం" అని చంద్రబాబు నొక్కి చెప్పారు. భవిష్యత్తును శాసించే శక్తి క్వాంటం సాంకేతికతలోనే ఉందని, అందుకే అమరావతిని క్వాంటం టెక్నాలజీకి లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. ఐటీ రంగంలో తెలుగువారు పోషించిన కీలక పాత్రను

మిగతా 2లో



## అమరావతి కాదు.. ప్రజలు 'చంద్రావతి' అని పిలుస్తున్నారు

- అమరావతిని ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న చింతా మోహన్
- తిరుపతిని రాజధానిగా చేయాలని సూచన
- నియోజకవర్గాల విభజన దేశ విభజన భావజాలానికి దారి తీయవచ్చని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రె స్ నేత చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢి ల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, అమరావతి నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం

మిగతా 2లో

## మోదీకి ట్రంప్ ఫోన్...

### 40 నిమిషాల పాటు సంభాషణ


- ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి
- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ

మిగతా 2లో



## నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు

### తమిళనాడు ఓటర్లపై విజయ్ హామీల వర్షం



- తిరుప్పూర్ ఎన్నికల సభలో కీలక హామీలు ప్రకటించిన టీవీకే అధినేత విజయ్
- చేనేత కార్మికులు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు
- ఏప్రిల్ 16న పార్టీ పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని వెల్లడి
- తమిళనాడులో 'విజిల్ విప్లవం' కోసం తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపు

పెన్ పవర్ డెస్క్:మిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్.. తన ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం కురిపించారు. తమిళనాడు రాజకీయాల్లో కీలకమైన కొంగు ప్రాంతంలోని టెక్స్‌టైల్ హబ్‌గా పేరుగాంచిన తిరుప్పూర్‌లో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు, రైతులు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 16న పుస్తక

మిగతా 2లో



## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

- బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సామ్రాట్ చౌదరి
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి

మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజన...

### 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిల్ రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



పెన్ పవర్ డెస్క్:నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజ న బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారా లశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది.పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో

మిగతా 2లో

## తెలంగాణలో మండుతున్న ఎండలు... పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు

మిగతా 2లో




## ప్రభుత్వ నిర్లక్ష్యం.. విద్యార్థులపై భారం!

ఇటీవల రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాలుగా చెల్లించకపో వడంతో విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.. ఫలితంగా ప్రైవేటు కళాశాలలు నేరుగా విద్యార్థుల నుంచే ట్యూషన్ ఫీజులు వసూలు చేయడం ప్రారంభించాయి. ఫీజు చెల్లించలేని విద్యార్థుల నుండి బాండ్ అఫిడవిట్లు తీసుకుని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధించే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ బకాయిలు సరిగ్గా విడుదల చేయకపోవడంతో ప్రభుత్వ కళాశాలలు సైతం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. చిన్న ప్రైవేటు విద్యాసంస్థలు వడ్డీలకు అప్పులు తెచ్చుకొని నిర్వహణ సాగిస్తున్నాయి. ఇదే సమయంలో, ప్రభుత్వ జీవోల ప్రకారం విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయరాదనే నిబంధనల కారణంగా ప్రైవేటు కళాశాలలు తమ కార్యకలాపాలను కొనసాగించలేకపోతున్నామని ఇటీవలే కోర్టును ఆశ్రయించి విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకునే అనుమతిని ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశాయి. అయితే ప్రభుత్వం తరఫున కౌంటర్ అఫిడవిట్ సమర్పణలో జాప్యం జరగడం, పలుమార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో, కోర్టు పిటిషనర్ల అభ్యర్థనను మధ్యంతర చర్యగా ఆమోదించింది. ఈ ఆదేశాలు 2026-27 విద్యా సంవ త్సరానికి వర్తించనున్నాయి. ఈ నెల 30లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి మరో అవకాశం ఇచ్చింది.

అయితే ఈ జాప్యం ప్రభుత్వ వైఖరిపై అనుమానాలు కలిగిస్తోంది. ప్రస్తుతం పరిస్థితి చూస్తే, ఒకవైపు ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరేందుకు ప్రోత్సహిస్తూనే, మరోవైపు తగిన ఆర్థిక మద్దతు అందించడంలో విఫలమవుతోంది. గ్లోబలైజేషన్, మార్కెటీకరణ ప్రభావంతో విద్య, వైద్యం వంటి సేవా రంగాల నుండి ప్రభుత్వం క్రమంగా వైదొలుగుతోంది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు తగిన మౌలిక సదుపాయాలు, సిబ్బంది లేకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. అదే సమయంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు భారీ ఫీజులు వసూలు చేస్తూ, విద్యను పేదలకు అందకుండా చేస్తున్నాయి. విద్యారంగం లాభాపేక్షకు లోబడి ఉండకూడదనే సూత్రాన్ని 'మోడ్రన్ డెంటల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఑ ఇతరులు వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర -2009' కేసు స్పష్టం చేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడిదారులు విద్యను వ్యాపారంగా మార్చేశారు.. ఇటీవల హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలు కూడా ఈ ధోరణికి చట్టబద్ధత కల్పిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో విద్యార్థి సంఘాలు, కళాశాల యాజమాన్యాలు చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కొంత మేర నిధులు విడుదల చేసింది. అయితే అవి మొత్తం బకాయిలతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి. అందుకే ప్రభుత్వం ప్రతీ విద్యా సంవత్సరం పూర్తయ్యేలోపు మొత్తం ఫీజులను విడుదల చేసే విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత ఉన్నత విద్యను అందిస్తే ప్రభుత్వంపై భారం తగ్గుతుంది. దీనిని అన్ని ప్రభుత్వాలు అమలు చేసేలా చట్టబద్ధత కల్పించాలి. అలాగే కోర్టు సైతం మాండమస్ రిట్ (ప్రభుత్వ సంస్థలు తమ బాధ్యతలను నిర్వర్తించేందుకు కోర్టు ఇచ్చే ఆదేశం) జారీ చేసి పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించాల్సిన అవసరం ఉంది. లేకపోతే, సామర్థ్యం లేని పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోంది.

# క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

## టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

గుర్తుచేస్తూ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి కూడా ఆంధ్రప్రదేశ్ వేదికగా మారడం గర్వకారణమని అన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 'అమరావతి 1ఎస్' కంప్యూటర్ పరిశోధనలకు, మేధా టవర్స్‌లోని 'అమరావతి 1క్యూ' కంప్యూటర్ పారిశ్రామిక వినియోగానికి ఎంతగానో తోడ్పడతాయని వివరించారు.

**క్వాంటం రంగంలో 'ఆత్మనిర్భర్' ఆంధ్రప్రదేశ్**

కేవలం 8 నెలల్లోనే ఈ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. "పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని నేను సూచించాను. దాని ఫలితంగానే ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూణెలోని డీఆర్డీఓ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఈ టెస్ట్‌బెడ్‌లు సిద్ధమయ్యాయి. వ్యూహాత్మక టెక్నాలజీల్లో ఇకపై భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశీయంగానే క్వాంటం ఉపకరణాలు తయారు చేయడం 'ఆత్మనిర్భర్' కార్యక్రమంలో కీలకమైన అంశం" అని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో రూపొందించిన 10 సూత్రాల్లో డీప్ టెక్ ఒక కీలకమైన అంశమని ఆయన గుర్తుచేశారు.

**డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ**

రాష్ట్రంలో చేపడుతున్న ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కూడా చంద్రబాబు వివరించారు. "కృష్ణా నదీ తీరంలో అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా, నెట్ జీరో కాన్సెప్టుతో నిర్మిస్తున్నాం. తిరుపతిలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్, అనంతపురంలో సెమీ కండక్టర్ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే డేటా సెంటర్, ఏఐ మౌలిక సదుపాయాలను ప్రారంభిస్తాం. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభమవుతుంది" అని ప్రకటించారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్', 'ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్' లక్ష్యాలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.

**45 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి.. విస్తృత ఉపాధి అవకాశాలు**

సాంకేతికతను కేవలం అనుసరించడమే కాకుండా, ఆవిష్కరణల స్థాయికి ఆంధ్రప్రదేశ్‌ను తీసుకెళ్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఐఐటీ చెన్నై, ఐబీఎం, వైసర్ సంస్థల భాగస్వామ్యంతో 45 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం, డేటా సెక్యూరిటీ వంటి ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తామని వెల్లడించారు. దీనివల్ల ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్, క్రయోజెనిక్స్ వంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని, డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**తొలి క్వాంటం టెస్ట్ ఫెసిలిటీ కలిగిన రాష్ట్రంగా ఏపీ**

మైనస్ 273 డిగ్రీల అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద క్వాంటం హార్డ్‌వేర్, సెమీ కండక్టర్లను పరీక్షించేలా ఈ రిఫరెన్స్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. ఈ రెండు టెస్ట్‌బెడ్‌ల ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, సర్టిఫై చేసేందుకు అవకాశం ఏర్పడింది. తద్వారా అమరావతి క్వాంటం వ్యాలీ, దేశంలోనే క్వాంటం హార్డ్‌వేర్‌ను ధృవీకరించే సామర్థ్యాన్ని అందిపుచ్చుకుంది.

ఈ కార్యక్రమంలో కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ కార్యదర్శి అభయ్ కరాందికర్, ప్రధాని సాంకేతిక సలహాదారు అజయ్ సూద్ (వర్చువల్ గా పాల్గొన్నారు), డీఆర్డీఓ డీజీ ఆర్వీ ప్రసాద్, క్యూబిట్ ఫోర్స్ ఫౌండర్ వెంకట సుబ్రమణియన్, ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్

- మొదటి పేజి తరువాయి

వర్ధంతికి తేడా తెలియని నారా లోకేశ్... 'రెడ్ బుక్' పేరుతో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ఉన్మాదం అనదగ్గ రీతిలో ట్రోలింగ్ జరుగుతోందని అన్నారు. ఫేక్ ఛానల్స్‌తో జగన్ కుటుంబాన్ని టార్గెట్ చేశారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో 'ఆర్గనైజ్డ్ క్రైమ్' జరుగుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేశ్ కు ఒకటే చెబుతున్నా... అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు... చట్టం ఎవరికీ చుట్టం కాదు... భవిష్యత్తులో ఆ చట్టం మీ మెడకే చుట్టుకుంటుంది అని హెచ్చరించారు.అమరావతి నిర్మాణం కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని, అందుకే వైఎస్ జగన్ 'మావిగన్' ప్రతిపాదన తెచ్చారని భరత్ స్పష్టం చేశారు. నీళ్లు ఎత్తిపోసే రాజధాని ప్రపంచంలో అమరావతి ఒక్కటేనని ఎద్దేవా చేశారు. జనం లేని అమరావతి కంటే, అన్ని వసతులు ఉన్న మావిగన్‌లో రాజధాని నిర్మించడమే ఉత్తమమని ప్రజల్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. అమరావతిలో రాజధాని కడితే అది నయా రాయపూర్, గాంధీనగర్ లాగా మారుతుందని, సాయంత్రం అయితే అధికారులు విజయవాడకు వెళ్లిపోతారని, అక్కడ ఎవరూ ఉండరని భరత్ వ్యాఖ్యానించారు. మంత్రులకు సింగపూర్‌లో శిక్షణా తరగతులు నిర్వహించాలనుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అవినీతి కేసులో జైలుకు వెళ్లిన సింగపూర్ మంత్రి ఈశ్వరన్‌తో శిక్షణ ఇప్పిస్తారా? అని ప్రశ్నించారు. గతంలో అమరావతి రైతులను సింగపూర్ తీసుకెళ్లి, చివరికి గ్రాఫిక్స్ చూపించి నట్టేట ముంచారని ఆరోపించారు.

## నియోజకవర్గాల పునర్విభజన...

## 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- మొదటి పేజి తరువాయి

815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశముంది. దీనితో లోక్ సభ స్థానాలు 543 నుంచి 850కి చేరవచ్చని అంచనా ఉంది. లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి 2029 ఎన్నికల్లో అమలు చేయాలని భావిస్తోంది. సీట్ల పెంపు తర్వాత దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయి. జనగణన తర్వాత వచ్చిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్ ఉంటుంది. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్ సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

## జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో ఇలాంటి సాహసయాత్ర నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర కొనసాగనుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 21 మంది విద్యార్థులు (8 మంది బాలికలతో సహా) ఈ బృందంలో ఉన్నారు. వీరంతా సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించనున్నారు. ఏప్రిల్ 15న మధ్యాహ్నం ఈ బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకొని, అక్కడి నుంచి తమ యాత్రను ప్రారంభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి నిర్వహించారు. వారిలో స్ఫూర్తి నింపుతూ, "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుగా మీరు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు వెళ్లడం చాలా ఆసక్తిగా, గర్వంగా ఉంది. సాధారణ వ్యక్తులలో లేని కృషి, పట్టుదల మీలో ఉన్నాయి. జీవితంలో మీరు ఎన్నో అవమానాలు, మాటలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటినీ అధిగమించి ఈ స్థాయికి రావడం అభినందనీయం. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు.

"మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుంది. ఈ కార్యక్రమాన్ని నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. మా కుటుంబంలో కూడా ఒకరు మాట తడబాటుతో ఇబ్బంది పడ్డారు. ఎంతోమంది ఎగతాళి చేశారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఒక పరీక్ష పెడతాడు, దానిని జయించే శక్తిని కూడా ఇస్తాడు. ఆ శక్తి మీ అందరిలో ఉంది. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించేలా, సొంత పిల్లల్లా చూసుకునేలా మీరు ఎదగాలి" అని లోకేశ్ పేర్కొన్నారు.ప్రతి ఏడాది ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పినట్టు 'అమ్మకు చెప్పలేని పని చేయవద్దు' అనే మాటను జీవితాంతం గుర్తుంచుకోండి. నా జీవితంలో కూడా ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎంతో సాయం చేశారు. అదేవిధంగా మీరు కూడా సమాజానికి తిరిగి సేవ చేయాలి. కనీసం 10 మందికి సాయపడాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడేలా మీ కృషితో, పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని మంత్రి ఉద్బోధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగుల ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# మోదీకి ట్రంప్ ఫోన్...

## 40 నిమిషాల పాటు సంభాషణ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాదాపు 40 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించుకున్నారు. ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి వారిద్దరు మాట్లాడుకోవడం ఇది రెండోసారి. తాజాగా, తనకు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.

మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో అమెరికా, భారత్ ద్వైపాక్షిక సహకారం సాధించిన గణనీయమైన పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలోని పరిస్థితులపై కూడా తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, స్వేచ్ఛగా, సురక్షితంగా నిర్వహించడం ఎంత అవసరమో నొక్కి చెప్పామని మోదీ పేర్కొన్నారు.కాగా, అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమైన నేపథ్యంలో వీరిద్దరు మాట్లాడుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకుడు సామ్రాట్ చౌదరి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ శాసనసభా పక్షం సామ్రాట్ చౌదరిని తమ పార్టీ నేతగా ఎన్నుకుంది. దీనితో ఆయన రేపు ప్రమాణం చేయనున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ ఎన్నిక కోసం పరిశీలకుడిగా వచ్చారు.

1990లో ఆర్జేడీలో సామ్రాట్ చౌదరి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1999లో వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ఆయన జేడీయూలో చేరారు. అనంతరం ఆయన బీజేపీలో చేరగా, కొన్నాళ్లకే 2018లో బీహార్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2023 మార్చిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మొదటి బీజేపీ నేతగా ఆయన నిలవనున్నారు. ఆయన కుష్వాహా వర్గానికి చెందిన నాయకుడు. బీహార్‌లో యాదవుల తర్వాత కుష్వాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. బీహార్‌లో ఇప్పటి వరకు ఈ వర్గానికి చెందిన నాయకుడికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రాలేదు. సామ్రాట్ చౌదరిని పెద్ద నాయకుడిగా చేస్తానని బీహార్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ క్రమంలో తొలుత ఉపముఖ్యమంత్రిగా చేశారు. రేపు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# అమరావతి కాదు.. ప్రజలు 'చంద్రావతి' అని పిలుస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

చేస్తూ తిరుపతిని రాజధానిగా చేయాలని ప్రతిపాదించారు. అమరావతిని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు ఇష్టపడటం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజలు దానిని "చంద్రావతి" అని పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. తిరుపతిని రాజధానిగా చేస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఆమోదిస్తారని అభిప్రాయపడ్డారు. డిజిటల్ యుగంలో పాలన సాగుతున్నప్పుడు లక్ష ఎకరాల రాజధాని ఎందుకని ప్రశ్నించారు. కేవలం వెయ్యి ఎకరాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే సరిపోతుందని, భారీ ప్రాజెక్టుల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుందని హెచ్చరించారు.ఇక, నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్యంలో తీవ్ర అసమానతలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాదికి 600 సీట్లు వస్తే, దక్షిణాదికి కేవలం 200 సీట్లు వచ్చే ప్రమాదం ఉందని, ఇది దేశ విభజన భావజాలానికి దారితీయవచ్చని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, కానీ డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తొందరపడకూడదని సూచించారు.

# నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు

- మొదటి పేజి తరువాయి

రూపంలో విడుదల చేస్తామని వెల్లడించారు. అయితే, అంతకంటే ముందే ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో కొన్ని "ప్రాధాన్యత హామీలను" ఆయన ప్రజల ముందుంచారు.ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత రంగానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చిన విజయ్, ఈ రంగానికి పలు కీలక హామీలు ప్రకటించారు.

చేనేత కార్మికులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో నేరుగా విక్రయించుకునేందుకు ప్రత్యేకంగా ఒక ఈ-కామర్స్ బ్రాండ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేనేత మగ్గాలు లేదా పవర్‌లూమ్‌లు ఉన్న ప్రతి కుటుంబానికి, పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, విద్యుత్ సవాళ్లను అధిగమించేందుకు ఏటా రూ. 30,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. చేనేత యూనిట్లకు 500 యూనిట్ల వరకు, పవర్‌లూమ్‌లకు 1,500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నూలు, రంగులపై 50 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. ప్రతి చేనేత కార్మికుడికి రూ. 10 లక్షల జీవిత బీమా కవరేజీ కల్పిస్తామన్నారు. చేనేత కార్మికుల నెలవారీ పింఛనును రూ. 3,000కు పెంచుతామని హామీ ఇచ్చారు.చిన్న పరిశ్రమలపై విద్యుత్ టారిఫ్‌ల భారాన్ని కూడా తగ్గిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. ఎంఎస్ఎంఈల కోసం పీక్-అవర్ విద్యుత్ ఛార్జీలను తాత్కాలికంగా నిలిపివేస్తామని, టెక్స్‌టైల్ రంగ పునరుద్ధరణకు మద్దతుగా ఐదేళ్లపాటు 100% విద్యుత్ పన్ను మినహాయింపు ఇస్తామని ప్రకటించారు.వ్యవసాయ రంగంపై దృష్టి సారిస్తూ, ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని విజయ్ హామీ ఇచ్చారు. అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు 50 శాతం రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. వరి సేకరణ ధరను క్వింటాల్‌కు రూ. 3,500కు, చెరకు ధరను టన్నుకు రూ. 4,500కు పెంచుతామన్నారు. ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ. 10,000 ఆర్థిక సాయం అందిస్తామని కూడా వాగ్దానం చేశారు.

పరిపాలనాపరమైన హామీలను కూడా విజయ్ ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లకు పైగా సర్వీసులో ఉన్న తాత్కాలిక సిబ్బందిని పర్మినెంట్ చేస్తామన్నారు. పోలీసు శాఖలో ప్రమోషన్లలో అవినీతిని నిర్మూలించి, పారదర్శక బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బందికి జీతాల పెంపు, సంక్షేమ ఆసుపత్రులు, మహిళా అధికారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.తన హామీలన్నీ నిజాయతీతో కూడినవని, మోసపూరితమైనవి కావని ప్రజలు తనను నమ్మాలని విజయ్ కోరారు. తమిళనాడు రాజకీయాల్లో ఒక "విజిల్ విప్లవం" తీసుకురావడానికి తనకు మద్దతివ్వాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు...

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ట్యూబ్‌లో పేలుడు సంభవించడంతో 9 మంది మృతి చెందగా, 30 మందికి పైగా గాయబడినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరు కార్మికులు లోపల చిక్కుకుపోయి ఉంటారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఈరోజు కార్మికులు పని చేస్తున్న సమయంలో బాయిలర్‌లో వైఫల్యం తలెత్తడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందారు.దీనితో వెంటనే కార్మికులు ప్లాంట్ నుంచి బయటకు పరుగెత్తే ప్రయత్నం చేయడంతో తొక్కిసలాట జరిగినట్లు చెప్పారు. దీనితో మరికొందరు గాయాలపాలయ్యారని వెల్లడించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించింది.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

- మొదటి పేజి తరువాయి

పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు.

ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# విజయవాడలో ఘనంగా రాష్ట్రస్థాయి డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవం..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్,14, భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛా విలువల స్థాపించడానికి చేసిన కృషి అపారమని, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ఆయన చూపిన బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ సామాజిక న్యాయ స్ఫూర్తితో ముందుకెళ్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమం, స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం శాఖా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

మంగళవారం నవ భారత రాజ్యాంగ నిర్మాత–భారత రత్న బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి 135వ జయంతి మహోత్సవం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. కళాక్షేత్రం ఎదురుగా ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం మంత్రివర్యులు ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్ష విజ్ఞాన సంపదకు అడ్డంకి కాదని నిరూపించి అడ్డంకులను అధిగమిస్తూ అఖండ భారతావనికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ రోజు సమాజంలోని ప్రతిఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు అనుభవిస్తున్నామంటే అందుకు రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా ఎదిగేందుకు కృషిచేస్తున్నారన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలో రాజీలేకుండా కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని దాదాపు 1,054 హాస్టళ్లు, 190 గురుకులాల్లో సౌకర్యాల కల్పనకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. వసతులతో పాటు కొత్త భవనాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడి విద్యార్థుల్లో గతేడాది దాదాపు 60 మందికి ఐఐటీ, నీట్ సీట్లు వస్తే ఈసారి 200 మందికి పైగా సీట్లు సాధించేలా శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు కేంద్రాల ద్వారా యూపీఎస్సీ సివిల్స్ శిక్షణ ఇస్తున్నామని మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వివరించారు.

అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి కృషి: ఎంఎం నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ మాట్లాడుతూ ఎస్సీలు అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాయుత కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనా విధానాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నామని, ఆయన జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. చిన్నారులు బాగా చదువుకొని ఎదిగినప్పుడే డా. బీఆర్ అంబేద్కర్‌కు అసలైన నివాళులు అర్పించినట్లన్నారు. బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ.. ఇలా అన్ని వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవసరమైన కేటాయింపులు ప్రభుత్వం చేసినట్లు వివరించారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తోందని.. ఒక్క మరమ్మతులకే రూ. 143 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గురుకుల విద్యార్థులు ఐఐటీ, నీట్ సీట్లు సాధించేలా ప్రత్యేక శిక్షణతో పాటు ఔత్సాహిక అభ్యర్థులు ఏపీ స్టడీ సర్కిళ్ల ద్వారా యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, బ్యాంక్స్ తదితర పోటీపరీక్షల్లో విజయం సాధించేందుకు కృషిచేస్తున్నట్లు ఎం.ఎం.నాయక్ తెలిపారు.

లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని అర్థం చేసుకుంటూ యువత స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని.. వాటి సాధనకు నిరంతరం కృషిచేయాలని పేర్కొన్నారు. అఖండ భారతావనిని ఏకతాటిపై నిలబెట్టగల బలమైన రాజ్యాంగాన్ని డా. బీఆర్ అంబేద్కర్ అందించారన్నారు. ఆయన ఆశయాల స్ఫూర్తి ప్రతిఒక్కరూ ప్రగతి దిశగా పయనించేందుకు దారిదీపాలని.. ఇంతటి మహోన్నత వ్యక్తి జయంతి రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించుకోవడం ఆనందదాయకమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి డా. బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిది: డా. పెదపూడి విజయ్ కుమార్, మాల కార్పొరేషన్ ఛైర్మన్

సమాజంలో ఏదో ఒక వర్గానికే కాకుండా అన్ని వర్గాల అభ్యున్నతికి భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని మాల కార్పొరేషన్ ఛైర్మన్ డా. పెదపూడి విజయ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ గారు చేసిన కృషి ప్రతిఒక్కరికీ తెలియజేసేందుకు ఆయన ఆశయాల బాటలో పయనించేందుకు ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని పేర్కొన్నారు. మొదటిగా చివరిగా మనం భారతీయులం అనే మాటకు సరైన అర్థాన్నిఇస్తూ దేశం ప్రగతి పథంలో పయనించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండాలి? ద్రవ్య వినిమయానికి ఒక కేంద్ర స్థానం ఉండాలని ఆయన ఇచ్చిన నివేదిక ఆధారంగానే 1935లో ఆర్‌బీఐ ఏర్పడిందన్నారు. వైస్రాయి కార్యనిర్వాహక సభ్యునిగా ఉన్న సమయంలో కార్మికుల సంక్షేమానికి విశేష కృషిచేశారని, ఈ దిశగా చేసిన చట్టాల్లో జాయింట్ లేబర్ మేనేజ్‌మెంట్ కమిటీల ఏర్పాటు అతి ముఖ్యమైందని చెబుతూ దేశానికి మహోన్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయున్ని స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

దేశ ఆత్మగౌరవానికి ప్రతీక.. డా. బీఆర్ అంబేద్కర్: డా. ఉండవల్లి శ్రీదేవి, ఛైర్‌పర్సన్, మాదిగ కార్పొరేషన్

మహా మేధావి డా. బీఆర్ అంబేద్కర్.. దేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని.. దారి కనిపించక చీకట్లో నడుస్తున్న వారికి దారిచూపిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖకు అధిక నిధులు కేటాయిస్తూ ఆయా వర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేస్తోందని.. పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. సామాజిక న్యాయ స్ఫూర్తితో ముందడుగు వేస్తూ ఎస్సీల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు వెల్లడించారు.

డా. బీఆర్ అంబేద్కర్ జయంతి.. దేశానికి పండగ: పోతుల బాలకోటయ్య, ఛైర్మన్, సాంఘిక సంక్షేమ బోర్డు

భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి దేశానికి పండగ అని సాంఘిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు. దేశానికి అత్యంత విలువైన మణిహారం డా. బీఆర్ అంబేద్కర్ అని.. ఆయన్ను అందరూ చదవాలి.. చదివించాలని సూచించారు. ఈ మహనీయుడు కొందరివాడు కాదని.. అందరివాడని, ఆయన జీవితానికి సంబంధించి ఒక పుస్తకాన్ని రూపొందించి వసతిగృహ విద్యార్థులకు అందజేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి, ఎస్సీ కమిషన్ సెక్రటరీ ఎస్.చిన్నరాముడు, ఎన్‌టీఆర్ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కేఎల్ హర్షిత, రాష్ట్ర మాల కార్పొరేషన్, మాదిగ కార్పొరేషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, షెడ్యూల్డ్ కులాల నాయకులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యే అంబేడ్కర్ ఆయుధం..ఎమ్మెల్యే నసీర్...





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 14, విద్యనే ఆయుధంగా మలుచుకుని భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం పాత గుంటూరు క్రిస్టియన్ పేట మెయిన్ రోడ్డు, గడ్డిపాడు మెయిన్ రోడ్డు, లాడ్జి సెంటర్, శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతదేశానికి ఎనలేని సేవలందించారని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను రాజ్యాంగంలో చేర్చారని, అందుకే ఆయనను భారత రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారని చెప్పారు.

సమాజంలో కులవ్యవస్థను నిర్మూలించేందుకు ఆయన నిరంతరం పోరాటం చేశారన్నారు. అంబేద్కర్ రచించిన అన్నిహిలేషన్ అఫ్ క్యాస్ట్ అనే గ్రంథం సామాజిక సంస్కరణలకు ఒక గొప్ప దారిదీపంగా నిలిచిందని చెప్పారు. ఎన్ని కష్టాలు వచ్చినా మన లక్ష్యాన్ని వదలకుండా కష్టపడి ముందుకు సాగాలనే గొప్ప మార్గాన్ని తమ జీవితం ద్వారా తెలియజేశామని వివరించారు..

# అమరావతి లో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ జయంతివేడుకలు





అమరావతి .పెన్ పవర్, ఏప్రిల్ 14, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అమరావతి సత్తనపల్లి క్రాస్ రోడ్ వద్ద మెయిన్‌రోడ్డుపై ఉన్న అంబేద్కర్ విగ్రహాని కి అంబేద్కర్ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# పీఎం సూర్య ఘర్"పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ ప్యానెల్స్..ఎమ్మెల్యే గళ్ళా మాధవి..





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 14, ఆంధ్రప్రదేశ్ ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ విద్యుత్ అందించే లక్ష్యంతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన" పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం 21వ డివిజన్ యతిరాజుల కాలనీలో ఘనంగా జరిగింది. లబ్ధిదారురాలు పున్నమ్మ కుటుంబానికి తొలి సోలార్ ప్యానెల్స్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి విద్యుత్ అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం సూర్య ఘర్" పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ ప్యానెల్స్ అందించడం ఎంతో సంతోషకరమని, ఒక్కో ఇంటికి సుమారు రూ.1.20 లక్షల వ్యయంతో ఈ ప్యానెల్స్ ఏర్పాటు చేయబడుతున్నాయని చెప్పారు. ఇది విద్యుత్ ఖర్చులను తగ్గించడమే కాకుండా, ప్రకృతి నుంచి లభించే సౌరశక్తిని వినియోగించి కుటుంబాలు స్వయం సమృద్ధిగా మారేందుకు దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా, అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను భవిష్యత్తులో వినియోగించుకునే లేదా అమ్ముకునే అవకాశాన్ని కూడా ఈ పథకం కల్పిస్తుందని వివరించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 2000 మంది లబ్ధిదారులను గుర్తించి దశలవారీగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామని, మొత్తం రూ.2.6 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. డాబా ఉన్న ఇళ్లలో ముందుగా ఏర్పాటు చేసేలా ప్రత్యేకంగా పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో స్వయం సమృద్ధి ఆర్థిక వ్యవస్థ (సెల్ఫ్ సూస్తాయినబ్లె ఎకానమీ ) నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో ఈ పథకం అమలు అవుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ అద్భుత పథకాన్ని తీసుకొచ్చిన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు, ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లబ్ధిదారుల తరఫున ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ ఈ , డి అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు..


# డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలు.అభివృద్ధికి దారిదీపాలు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, బోండా ఉమామహేశ్వరరావు..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 14, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకాలని.. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత దేశ ప్రగతికి బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం నవ భారత రాజ్యాంగ నిర్మాత–భారత రత్న బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవం సందర్భంగా నగరంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంబేద్కర్ అందించిన స్ఫూర్తితో ముందడుగు వేస్తూ ప్రగతిపథ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్ కుల వివక్ష నిర్మూలనకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం అహర్నిశలు కృషిచేశారని, సమాజంలోని ప్రతిఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల ఫలాలు అందుకునేలా చేశారని శాసనసభ్యులు ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యను సాధనంగా తీసుకుని వ్యక్తి మాత్రమే కాకుండా సమాజం మొత్తం అభివృద్ధి చెందాలన్న ఆయన సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని.. వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు...

# అన్యాయాన్ని ప్రశ్నించే చైతన్యమే అంబేడ్కరిజం.జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..



గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 14, సమాజంలో అన్యాయం ఏ రూపంలో ఉన్నా దానిని ప్రశ్నించే చైతన్యమే అసలైన అంబేడ్కరిజమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. జ్ఞానమే అసలైన సంపదని , బానిసత్వం నుంచి విముక్తికి జ్ఞానం ఒక్కటే మార్గమని నిరూపించిన మహనీయుడు అంబేద్కర్ అంటూ కొనియాడారు. భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంభేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నగరంలోని పలు డివిజన్లలో జరిగిన అంభేద్కర్ జయంతి వేడుకలకు అయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చాకలిగుంట , నల్లచెరువు , లాంచెస్టర్ రోడ్డు , నగరంపాలెం , లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించ్చారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అంభేద్కర్ ఉన్నతమైన ఆలోచనా విధానం , మహోన్నతమైన వ్యక్తిత్వం ఒక కాలానికో , ఒక వర్గానికో పరిమితం కాదన్నారు. భారతదేశంలో జన్మించిన ప్రతీ ఒక్కరి ఆస్తి అంబేద్కర్ అంటూ వ్యాఖ్యానించ్చారు. రాజ్యాంగం ద్వారా అత్యంత బలమైన చట్టభద్ధమైన వ్యవస్థను మనకు అందించిన మహా మనిషి అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నతమైన విద్యను అభ్యసించినా , ఉన్నతమైన పదవులను అధిరోహించినా తన మూలాలాను , తన వారు పడుతున్న బాధలను ఏ దశలోనూ అయన మరచిపోలేదన్నారు. బడుగు బలహీన వర్గాలను , అణగారిన , పీడిత , తాడిత ప్రజలకు అయన అందించిన ప్రజాస్వామ్య ఆయుధాలు వారి జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ఒకరి కష్టాలను , బాధలను అందరూ పంచుకోవాలని , కులమతాల అడ్డుగోడలు లేని సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ కలలు కన్నారని , ఆ కలలను నిజం చేయటమే ఆ మహనీయునికి మనం అందించే ఘన నివాళి అని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర కార్మిక నేత సోమి శంకరరావు , జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా , డివిజన్ అధ్యక్షులు ఏడుకొండలు , చెన్నం శ్రీకాంత్ , కోలా అంజి , గిడుతూరి సత్యం , బాజీ , , రెల్లి నరసింహారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కోసం పోరాడిన ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మంగళవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈటిసి సమావేశ మందిరంలో జరిగాయి. ఉత్సవాల ప్రారంభ సూచికగా జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించారు. ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు అతిథులు పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చరిత్రపై రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. తొలుత 94 మందికి రూ. 1.22 కోట్లు విలువచేసే 94 యూనిట్లను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. నేటి యువత అంబేద్కర్ మాదిరిగా కష్టపడి చదివి, దేశానికి ఉపయోగపడేలా ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సమాజ హితం కోరుతూ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. దేశ ప్రజలకు ఎలా సేవలందించాలనే దిశగా యువత ఆలోచించాలన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి నెల ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని, సందర్శిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో పౌరహక్కుల రోజును జయప్రదంగా జరుపుతామని కలెక్టర్ ప్రకటించారు. ఆ గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఐఏఎస్ పరీక్ష రాసేందుకు ముంబాయి వెళ్ళగా అంబేద్కర్ సమాధి సందర్శించామన్నారు. ఆ ప్రాంతమంతా ఇప్పుడు ఆధ్యాత్మిక దేవాలయంగా మారిందన్నారు. బోధి సత్వ అంబేద్కర్ గా దైవంతో సమానం అని ఆయనను పూజిస్తున్నట్లు వివరించారు. ఆయన చరిత్రపై ప్రత్యేకంగా వర్క్ షాపులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు మాత్రమే నాయకుడు కాదని, ప్రపంచానికి నాయకుడుగా అభివర్ణించారు. ప్రపంచంలో అత్యధిక ఫోటోలు, విగ్రహాలు ఉన్న గొప్ప మేధావి, అంబేద్కర్ అని ఆయన చెప్పారు. ఆయన చరిత్రను తెలుసుకుని స్ఫూర్తితో ముందుకు నడవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ సామాజిక భవనానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, క్షేమంగా జీవించే అవకాశాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించారని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రజలకు హక్కులు కల్పించడం కొరకే స్వాతంత్ర్య భారతదేశానికి పునాది వేశారన్నారు. అణగారిన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. మహిళల హక్కులు, కార్మికుల సంక్షేమం కొరకు అనేక చట్టాలు రూపొందించారని వర్ణించారు. విద్యతోనే జీవితాలు మారిపోతాయని గుర్తించిన గొప్ప మేధావిగా దేశ చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాల రక్షణ, సంక్షేమం పోలీసుల బాధ్యతేనన్నారు. వారి సమస్యలు ఏమైనా ఉంటే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో నేరాలను పూర్తిస్థాయిలో నిరోధిస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆశయాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ ల సంక్షేమ కొరకు మైత్రి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అలాగే పోలీసు అధికారులంతా కలిసి పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హోటల్స్, వాణిజ్య తదితర ప్రాంతాలలో బాలికలు, యువత, మహిళల భద్రత కొరకు ప్రేరణ, స్ఫూర్తి రగిలిస్తామన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలు స్థాపించే దిశగా అడుగులు



వేస్తున్నామన్నారు. దేశానికి రాజ్యాంగం రచించిన మేధావిగా అంబేద్కర్ నిలిచారని శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత చెప్పారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్య ఫలాలు అడుగున ఉన్న వర్గాలకు అందించేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. విద్యావంతులైతేనే అన్ని సామాజిక వర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధిలోకి వస్తాయని చట్టాలు రూపొందించారని వివరించారు. సామాజిక అంతరాలను తొలగించడానికి ఓటు హక్కు కల్పించి, సమానత్వానికి పునాది వేశారన్నారు. కేరళ రాష్ట్రం అక్షరాస్యతలో ముందుకు వెళ్లిందని, ఆ దిశగా మన రాష్ట్రంలోనూ అక్షరాస్యత పెరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలంతా చదువుకోవాలని, వారికి 33శాతం రిజర్వేషన్లు వర్తింపచేయాలని పోరాడిన అంబేద్కర్ నేటికి ఆదర్శప్రాయుడన్నారు. మహిళలు చట్టసభలలోకి వెళ్లే అవకాశాలు త్వరలో రానున్నాయన్నారు. ప్రతి ఇంటిలోనూ తమ పిల్లలను సమానత్వంతో పెంచాలన్నారు. దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ నేడు సజీవంగా ప్రజల హృదయాల్లో ఉన్నారని బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు అన్నారు. అట్టడుగున ఉన్న సామాజిక వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. నైతిక విలువలతో జీవించడమే గాకుండా సమాజానికి మార్గదర్శకుడయ్యారన్నారు. నేటి యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలన్నారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతోనే నాయకులు పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజదిబోరా, శిక్షణ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.శృతి, ఏ ఎస్ డబ్ల్యూ సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు జి.చార్వాక, డి.వందనం, బుజ్జి, రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణభట్టు, మోహన్ కుమార్ ధర్మ, నరసయ్య, సుందరం, తదితరులు పాల్గొన్నారు.

## బయోఫార్మా రంగంలో నూతన శకం నూతన ఆవిష్కరణల దిశగా భారత్ అడుగులు.జగత్ ప్రకాష్ నడ్డా..



విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 14, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మరియు రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి) ప్రపంచ ఫార్మాస్యూటికల్ రంగంలో, బయోలాజిక్స్, బయోసిమిలార్స్, స్పెషాలిటీ డ్రగ్స్ ఇప్పుడు ఫార్మాస్యూటికల్ ఆదాయాలలో 40 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్నాయి. జెనరిక్ మందులలో అగ్రస్థానం కారణంగా చాలా కాలంగా 'ప్రపంచ ఫార్మసీ'గా పిలుస్తోన్న భారతదేశ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ, ఇప్పుడు విస్తరణ నుండి ఆవిష్కరణల వైపు తన దృష్టిని మళ్లించడానికి సిద్ధంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత ప్రభుత్వం జెనరిక్స్‌లో తన బలాన్ని నిలుపుకుంటూనే, ఈ అభివృద్ధి చెందుతున్న విభాగాలలో దేశం అధిక వాటాను దక్కించుకునేలా ముందుచూపుతో కూడిన విధాన రూపకల్పనని అమలు చేస్తోంది. దీని ద్వారా కొత్తగా ఎదుగుతున్న రంగాల్లో దేశానికి మరింత భాగస్వామ్యం దక్కేలా చూడటమే లక్ష్యంగా పెట్టుకుంది, అదే సమయంలో జనరిక్ రంగంలో ఉన్న బలాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది.

2026–27 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన రూ. 10,000 కోట్ల 'మిషన్ బయోఫార్మా మాన్యుఫ్యాక్చరింగ్ శక్తి' ఈ దిశగా ఒక నిర్ణయాత్మక ముందడుగుగా నిలిచింది. రానున్న 8 నుంచి 10 సంవత్సరాలలో బయోఫార్మా ఆవిష్కరణలకు, అధిక విలువ కలిగిన చికిత్సా విధానాలకు ప్రపంచ కేంద్రంగా ఎదగాలన్న భారతదేశ సంకల్పానికి ఇది సంకేతం. లోతైన శాస్త్రీయ సామర్థ్యాలను పెంపొందించడం, ఆవిష్కరణల ఆధారిత సంస్థలను ప్రోత్సహించడం, అలాగే తదుపరి తరం ఔషధాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడం వంటి ఈ లక్ష్యాలనే ఆధారంగా చేసుకుని ఈ దిశగా ప్రయాణం కొనసాగుతోంది.

ఈ కార్యక్రమం బయోలాజిక్స్, బయోసిమిలర్స్, అధునాతన చికిత్సల రంగాల్లో దేశీయ సామర్థ్యాలను వేగంగా పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫార్మాస్యూటికల్స్ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ, బయోటెక్నాలజీ శాఖ చేపట్టిన ప్రిప్ (ఫార్మా మెడ్‌టెక్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణ ప్రోత్సాహం), రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఒ ఇన్నోవేషన్ పథకం, బయోనెస్ట్ వంటి కార్యక్రమాలకు ఇది తోడ్పడుతోంది. జీవ విజ్ఞాన రంగంలో, ముఖ్యంగా బయోఫార్మాస్యూటికల్స్‌లో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే వీటి ఉద్దేశ్యం. ఇవన్నీ కలసి దేశంలో ఆవిష్కరణ వాతావరణాన్ని బలపరచడం, పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, జనరిక్ ఔషధాల నుంచి ఆవిష్కరణ ఆధారిత ఔషధ అన్వేషణ, అభివృద్ధి వైపు మార్పు తీసుకురావడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి.

ఈ వ్యూహంలో కీలకమైన అంశంగా ఫెర్మెంటేషన్ ఆధారిత తయారీ సామర్థ్యాల అభివృద్ధి నిలుస్తోంది. యాంటీబయాటిక్స్, వ్యాక్సిన్లు, ఎంజైమ్స్, బయోలాజిక్స్ తయారీలో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉన్నప్పటికీ, ఈ రంగం చాలా కాలంగా దిగుమతులపై ఆధారపడుతూ వచ్చింది. మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం, సాంకేతికత అభివృద్ధి, బదిలీకి సహకారం అందించడం, లక్ష్యిత ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా ఈ కీలక రంగంలో దేశీయ సామర్థ్యాలను పెంచి, ప్రపంచ స్థాయిలో పోటీతత్వాన్ని బలపరచేందుకు భారత్ కృషి చేస్తోంది.

అదే స్థాయిలో ప్రాధాన్యం ఉన్న మరో అంశం దేశంలోని క్లినికల్ రీసెర్చ్ వ్యవస్థ విస్తరణ. ఏర్పాటు కానున్న 1,000 గుర్తింపు పొందిన క్లినికల్ ట్రయల్ కేంద్రాలు ప్రపంచ స్థాయి ఔషధ అభివృద్ధి కేంద్రంగా భారత స్థానాన్ని గణనీయంగా పెంచనున్నాయి. తక్కువ ఖర్చు ప్రయోజనం, పెరుగుతున్న నైపుణ్యం కలిగిన పరిశోధకుల వనరు వల్ల సమర్థవంతమైన, నాణ్యమైన క్లినికల్ పరీక్షలకు భారత్ ప్రత్యేక అవకాశాలు అందిస్తోంది. ఇదే సమయంలో నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడం, సంస్థాగత సామర్థ్యాలను పెంచడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు సరిపడే విధంగా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నారు. దీని వల్ల అనుమతులు వేగంగా లభించడం, ప్రపంచ స్థాయి భాగస్వాముల్లో విశ్వాసం పెరగడం సాధ్యమవుతోంది.

గత కొన్ని సంవత్సరాల్లో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్ (ఏ పి ల్ స్ ), కీలక ప్రారంభ పదార్థాల (కె స్ ఎం ) స్థానికీకరణలో భారత్ వేగంగా ముందడుగులు వేసింది. దీనికి పి ల్ ఐ పథకం, బల్క్ డ్రగ్ పార్క్ పథకాలు ప్రధాన కారణం. ఈ చర్యల వల్ల దేశంలో ఔషధ ధరలు ప్రపంచంలోనే తక్కువ స్థాయిలో నిలిచాయి, ప్రజలకు వైద్యం ఖర్చు అందుబాటులో ఉండేలా సహకరించాయి. ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పర్యోజన ద్వారా తక్కువ ధరల్లో నాణ్యమైన జనరిక్ ఔషధాలు మరింత విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి; 19,000కి పైగా జనౌషధి కేంద్రాలు లక్షలాది మందికి సేవలందిస్తున్నాయి. క్యాన్సర్, అరుదైన వ్యాధుల ఔషధాలపై కస్టమ్స్ సుంకాల సర్దుబాటు వంటి అనుబంధ చర్యలు ప్రాణరక్షక చికిత్సలను మరింత అందుబాటులోకి తెస్తున్నాయి. ఆధునిక చికిత్సలు విస్తరి...

## అంబేడ్కర్ స్ఫూర్తితో సూర్య ఘర్ పథకం.ఎమ్మెల్యే నసీర్..





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 14, గుంటూరు నగరంలోని బావాజీ నగర్ నాలుగో లైనులో పీఎం సూర్య ఘర్ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ప్యానెల్ తో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. అంబేద్కర్ లక్ష్యానికి అనుగుణంగా దళితుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా పాలన సాగిస్తున్నామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 200 యూనిట్లకంటే తక్కువ విద్యుత్ వినియోగించే సుమారు 2200 కుటుంబాలకు రూ. 26 కోట్లతో సోలార్ పవర్ ప్యానెల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ ఉచితంగా అందించడంతోపాటు మిగిలిన విద్యుత్ ను పవర్ గ్రిడ్ కు విక్రయించుకునే అవకాశం కూడా ఉంటుందన్నారు. రాష్ట్రంలో పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా పేదలకు ఉచితంగా విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని అన్ని గృహాలకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు విద్యుత్ శాఖ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నారని అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని ఎమ్మెల్యే నసీర్ సూచించారు. పేద దళిత కుటుంబాలకు అండగా నిలుస్తోన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

## డా. బి.ఆర్.అంబేద్కర్ జన్మ దినోత్సవం నిర్వహించిన అంబేద్కర్ బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు. అత్తోట పోతురాజు..






గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 14, తాడేపల్లి మండలం డోలస్ నగర్ ఏరియాలో ఉన్న అంబేద్కర్ బాలల పార్లమెంట్ పిల్లలు ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జన్మ దినోత్సవం నిర్వహించారు మంగళవారం ఉదయం స్థానిక సినిమా హాల్ సెంటర్ డోలస్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కు చేరుకొని పూలదండ వేసి అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని తెలుసుకున్నారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా,అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్తగా, మొదటి న్యాయ మంత్రిగా చరిత్రలో నిలిచిపోయారని దళితుల హక్కుల కోసం 'బహిష్కృత అణగారిన వర్గాల ఆశా జ్యోతి, భారత రాజ్యాంగ రచనకు నేతృత్వం వహించి పూర్తి చేసిన ప్రపంచ మేధావి అని 1956లో బౌద్ధమతాన్ని స్వీకరించడం ఆయన జీవితంలోని ముఖ్యమైన, విప్లవాత్మకమైన సంఘటన అని 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్‌లోని మహూ లో అంబేద్కర్ జన్మించారని కొలంబియా విశ్వవిద్యాలయం లో ఉన్నత విద్యను,లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్ డిగ్రీలు పొందారని సామాజిక న్యాయ పోరాటం కోసం 1927 లో మహాద్ సత్యాగ్రహం చాదార్ ట్యాంక్ నీటి కోసం చేసిన హిందువుగా పుట్టాను, కానీ హిందువుగా చనిపోను' అని ప్రకటించారు అని 1947 స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా రాజ్యాంగాన్ని రూపొందించారు అని ఆయన స్ఫూర్తి తో మీరు కూడా అలాగే అభివృద్ధి చెందాలని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు పెద్దీపాగ అనీల్ కుమార్,అంబేద్కర్ బాలల పార్లమెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్

గుంటూరు, పెన్ పవర్ ఏప్రిల్ 14: సోమవారం కలెక్టరేట్ ఆవరణలోహొచలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి ప్రారంభించారు. పీజీఆర్ఎస్ కు విచ్చేసిన దరఖాస్తుదారులకు మజ్జిగ కూడా పంపిణీ చేశారు. వేసవి ఎండలు దృష్ట్యాహొకలెక్టరేట్‌హొఆవరణ లోని వివిధ శాఖల కార్యాలయాలకు వచ్చే సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి సోమవారం చలివేంద్రంలో నీరు, మజ్జిగ పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.

## మైక్రో ఆర్టిస్ట్ అన్నం మహితను అభినందించిన జిల్లా ఎస్పీ

**అరుదైన కళలలో రాణిస్తూ ప్రతి విద్యార్థి తనదైన నైపుణ్యాన్ని ప్రదర్శించాలి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14: చదువుతో పాటు అరుదైన కళలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ విద్యార్థులకు తెలిపారు. చీరాల వాసి అన్నం మహిత డా.బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను 50 పెన్సిల్ లీడ్స్‌పై చెక్కిన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి తను చెక్కిన అంబేద్కర్ జీవిత చరిత్రను చూపించింది. ఆమె గతంలో కూడా గాంధీజీ చరిత్రను పెన్సిల్ లీడ్స్ పై చెక్కినట్లు తెలిపింది. ఆమె మైక్రో ఆర్ట్ కళ ప్రదర్శన పై జిల్లా ఎస్పీ గారు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే అరుదైన కళలపై ఆసక్తి పెంపొందించుకుని తనదైన శైలిలో పెన్సిల్ లీడ్స్‌పై




మహనీయుల జీవిత చరిత్రలను చెక్కుతున్న అన్నం మహిత ప్రతిభ అభినందనీయమని తెలిపారు. అంబేద్కర్ జీవిత చరిత్ర సారాంశాన్ని ఎంతో సూక్ష్మంగా ఆ కళలో ప్రతిబింబించడం ఆసక్తికరంగా ఉందన్నారు. ప్రస్తుత యువత చదువుతో పాటు తమలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## రాచకొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు..

గుంటూరు, పెన్ పవర్,ఏప్రిల్,14, గుంటూరు సిటీ లాడ్జి సెంటర్ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఈరోజు ఉదయం తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, రాజ్యాంగ ప్రదాత, ప్రగాఢ దేశభక్తుడైన అంబేద్కర్ ను కులం ఆధారిత రిజర్వేషన్ అంశానికి పరిమిత చేయడం శోచ నీయమని లక్ష్మయ్య అన్నారు. అంబేద్కర్ మొదటి నుంచి మహిళా సాధికారత, సమాన హక్కులు, రాజకీయ, ఆర్థిక రాజకీయ సమతుల్యం కోసం పోరాడారని, భారత్ బలంగా, ఐక్యంగా ఉండాలంటే పోరాడు తెచ్చుకున్న స్వతంత్రం సురక్షితంగా ఉండాలంటే బలమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగంలో



పొందుపరిచారని, అందుకోసం ఫెడరేషన్ కాకుండా యూనియన్ ఆఫ్ స్టేట్ గా అభివర్ణించారని, ఐక్యత కంటే ఏకతకు ప్రాధాన్యత ఇచ్చారని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాస్వామి 54వ డివిజన్ అధ్యక్షులు ఆనందు 53వ డివిజన్ అధ్యక్షులు దయ రత్నం బీసీ కుల సంఘ నాయకులు దళిత కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధి పథంలో నరసరావుపేట

**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**వల్లప చెరువు పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**జననేత సంకల్పం – నరసరావుపేట అభివృద్ధికి మార్గం.**

**రూ. 50 లక్షలతో పనులకు శంకుస్థాపన త్వరలో (ఆర్ఆర్ఆర్) పథకం ద్వారా సుందరీకరణ.**





నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 14: నరసరావుపేట నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అహర్నిశలు శ్రమిస్తున్న శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పట్టణ అభివృద్ధిలో మరో కీలక మైలురాయిని అధిగమించారు. నరసరావుపేట పట్టణ ప్రజల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చే చారిత్రాత్మక వల్లప చెరువు అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారు. జల వనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే వల్లప చెరువు దగ్గర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. (జి.ఎన్.ఆర్.జె.సీ ) నిధులు రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరించే అరవింద బాబు ఈ నిధులతో చెరువు కట్టను పటిష్టం చేయడంతో పాటు ప్రాథమిక మౌలిక వసతులను మెరుగుపరుస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన భవిష్యత్ ప్రణాళికను వివరించారు రాబోయే రోజుల్లో రిపేర్, రినోవేషన్ అండ్ రిస్టోరేషన్ (ఆర్ఆర్ఆర్) పథకం కింద మరిన్ని భారీ నిధులను తీసుకువచ్చి, వల్లప చెరువును పూర్తిస్థాయిలో సుందరీకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ చెరువును కేవలం నీటి వనరుగానే కాకుండా, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. నీటి భద్రత అనేది సాగునీటి సంఘాల మరియు ప్రతి పౌరుడి బాధ్యత అని, వనరులను కాపాడుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నరసరావుపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు పనితీరుపై స్థానిక ప్రజలు, రైతులు మరియు సాగునీటి సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట ఇస్తే తప్పని నాయకుడిగా ఆయన చేస్తున్న కృషి పట్టణ రూపురేఖలను మారుస్తోందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం–జనసేన–బీజేపీ కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు







నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం నరసరావుపేట నియోజకవర్గంలో వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం నరసరావుపేటలో వివిధ ప్రాంతాలలో ఘనంగా జరిగాయి.

కార్యక్రమ విశేషాలు:

ముందుగా టీడీపీ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు, అనంతరం స్థానిక గడియారస్తంభం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన ఎమ్మెల్యే. తదుపరి పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అధికారిక వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్. ఆయన అణగారిన వర్గాల ఆశాజ్యోతి. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14: చిలకలూరిపేట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి విడదల రజని ఈ కార్యక్రమాలకు నేతృత్వం వహించారు. ముందుగా పట్టణంలోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఘన నివాళులర్పించారు. అనంతరం విడదల రజని ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి నివాసం నుండి ఎన్నార్టీ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రజని అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజని మాట్లాడుతూ "బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి. ఆయన చూపిన బాటలోనే సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తాం."ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలి, పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కందుల శ్రీకాంత్ సహా నియోజకవర్గ స్థాయి వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కట్టవాదలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14: కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పంచాయతీ కట్టా వాద గ్రామంలో మంగళవారం అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు కట్టవాద యువత ఘనంగా నిర్వహించారు. ఈ ఈ ఘనమైన కార్యక్రమాన్ని కట్ట వాద గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ యారం పృథ్వి కట్టవాద గ్రామ ప్రజలతో కలసి బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. యారం పృద్వి మాట్లాడుతూ నేడు సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు మద్యపానానికి దూరంగా ఉండి ప్రతి ఒక్కరూ జ్ఞానసముపార్జన చేయాలని అప్పుడే మనం అంబేద్కర్ కి అర్పించే ఘన నివాళి అని హితవు పలికారు. అనంతరం గ్రామ ప్రజలు మిఠాయిలు పంచుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జేమ్స్ మార్పు మరియు దాసు కాగిత రాజేష్ యారం సంసోను మార్పు యేసోబు సలగల నితీష్ బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జలధార – జలహారతి పనులు ----

# రూ.26.46 కోట్లతో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 14: పల్నాడు జిల్లాలో భూగర్భ జల మట్టం పెంచేందుకు రానున్న మూడు నెలల్లో రూ.26.46 కోట్లు వెచ్చించి పనులు చేపట్టనున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. మొత్తం 274 నీటి సంఘాల ద్వారా 357 పనులు చేపట్టనున్నామన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జలధార – జల హారతి కార్యక్రమం కింద సాగు నీటి సంఘాల ద్వారా చేపట్టనున్న పనులకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని భూగర్భ జల మట్టం 3మీటర్ల నుంచి 6మీటర్ల మేరకు పెరిగే అవకాశం ఉందన్నారు. మొత్తం 227 చెరువులలో పూడిక తీత పనులు, కాల్వల పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీటి ఉ తాగునీటి సరఫరా, భూగర్భ జల మట్టం మెరుగుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, జిల్లా భూగర్భజల శాఖ అధికారి రామ్ బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులు.. ప్రమాదాల వేళ ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ప్రజల్ని కాపాడేవారే నిజమైన హీరోలు : ప్రత్తిపాటి

**అగ్ని ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన ఉండాలి.**

**అగ్నిప్రమాద వారోత్సవాలు ప్రారంభించి, అగ్నిమాపక సిబ్బంది సేవలను కొనియాడిన మాజీమంత్రి.**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14: చిలకలూరిపేట : నేషనల్ ఫైర్ సర్వీస్ డే సందర్భంగా మంగళవారం (ఏప్రిల్ 14) ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు 20వ తేదీ వరకు జరుగుతాయని, ఊహించని విపత్తులు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ఉత్తమ సేవలందిస్తున్న అగ్నిమాపక సిబ్బందే మనకు నిజమైన హీరోలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఫైర్ స్టేషన్ రోడ్ లోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. వేసవిలో అధికంగా అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశమున్నందున ప్రజలు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వ్యాపారవర్గాలు అగ్నిమాపక శాఖ నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, అపార్ట్ మెంట్లు నిర్మించుకునే వారు, నిర్మాణ సంస్థలు, గుత్తేదారులు కూడా ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, అప్పుడే భవిష్యత్ లో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలకు సకాలంలో సరైన రక్షణ లభిస్తుందన్నారు. ప్రజలు వారోత్సవాల ముఖ్య లక్ష్యాన్ని గ్రహించి, అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మాజీమున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమరా రమాదేవి, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు , షేక్ మస్తాన్ వలి, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఎంపీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు.



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఈరోజు బాపట్లలోని ఎంపీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సాదు నాగేశ్వరావు, పటాన్ రాజేష్, భోగిరి రామారావు, భోగిరి పృథ్వీరాజ్, నర్రా ఏడుకొండలు, బడుగు పృధ్వీ రాజ్, మద్దాల పాపయ్య, గవిని దుర్గ ప్రసాద్, దయరావు, నీలాంబరం, గద్దె హేమసుందరావు, ఏ నారాయణ, బుజ్జి బాబు, మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# హక్కులను కాపాడుకునేందుకు పోరాటం

ఉక్కునగరం : పెన్ పవర్, ఏప్రిల్, 14: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు బహుజనులు ఇప్పటికీ పోరాటం చేయాల్సి రావడం దురదృష్టకరమని ప్రముఖ రచయిత, సామాజిక విశ్లేషకులు అరుణ గోగులమండ అన్నారు. జ్యోతిరావు పూలే, బిఆర్.అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ జయంతుల సందర్భంగా శనివారం ఉక్కునగరంలోని అంబేద్కర్ కళాక్షేత్రంలో 'భారత రాజ్యాంగం మత స్వేచ్ఛ' అంశంపై సదస్సు నిర్వహించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుకోటి చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య వక్తగా అరుణ గోగులమండ హాజరై మాట్లాడుతూ, సనాతన ధర్మం పేరుతో బడుగు, బలహీన వర్గాలను అణచివేసిన సామాజాన్ని ప్రశ్నిస్తూ సామాజిక న్యాయం కోసం ఆ మహనీయులు చేసిన అవిశ్రాంత పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని ఆమె ఉద్ఘాటించారు.

# అంబేద్కర్ ఆలోచనలే దేశాన్ని ప్రపంచంలో మేటిగా నిలిపాయి : ప్రత్తిపాటి

అంబేద్కర్ స్ఫూర్తితోనే ఎన్టీఆర్, చంద్రబాబు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు.
అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రత్తిపాటి.
స్వయంగా బైక్ నడుపుతూ.. బాబాసాహెబ్ విగ్రహాలకు, చిత్రపటాలకు ఘన నివాళులర్పించిన మాజీమంత్రి.
టీడీపీ ఎస్సీ సెల్ ఏర్పాటుచేసిన అన్నదానం ప్రారంభించి, అన్నవితరణ చేసిన ఎమ్మెల్యే.






చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14: చిలకలూరిపేట : ప్రపంచం గర్వించే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతావనికి అందించిన మహనీయుడు, ప్రపంచమేధావి, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఆయన ఆలోచనలే మనదేశాన్ని అన్నిదేశాలకు మేటిగా నిలిపాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. తన నివాసం నుంచి స్వయంగా బైక్ నడుపుతూ, స్థానిక సంజీవనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న ప్రత్తిపాటి, రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద, కళామందిర్ కూడళ్లలోని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించి, చివరిగా స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, బాబాసాహెబ్ చిత్రపటానికి నివాళులర్పించారు. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన ప్రత్తిపాటి.. ఎస్సీ సెల్ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించి, ప్రజలకు అన్నవితరణ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ఎన్టీఆర్, చంద్రబాబులు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు

అంటరానితనం, కులవివక్షపై అంబేద్కర్ సాగించిన పోరాటమే సమసమాజ స్థాపనకు దోహదపడిందని ప్రత్తిపాటి చెప్పారు. అంబేద్కర్ రచనా నైపుణ్యం వల్లే నేడు భారతీయులందరూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో సంతోషంగా జీవిస్తున్నారన్నారు. ఈ దేశంలో భిన్న పార్టీలు, భిన్న వాదనలు, విభిన్న మతాలున్నా.. భారతీయులంతా ఐక్యంగా ఉండటానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగమేనన్నారు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలుచేస్తున్న ఏకైక పార్టీ దేశంలో తెలుగుదేశం ఒక్కటేనని ప్రత్తిపాటి చెప్పారు. ఆ మహనీయుడి ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో నాడు స్వర్గీయ ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీనవర్గాలకు అన్నివిధాల అండగా నిలిచారని, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పాటుపడ్డారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమరా రామదేవి, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని విజయ్ సాయి, ఎస్సీ సెల్ నాయకులు పంగులూరి వెంగల రాయుడు, కుల్లి చిన్నబాబు, మైల గణేష్, గణేష్, కొప్పుల జ్యోతి రత్న బాబు, జున్ను చిన్ను, పిల్లి లెనిన్, మాణిక్యాలరావు, మాజీ కౌన్సిలర్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14: చిలకలూరిపేట: పట్టణంలో నరసరావుపేట రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో గొప్ప అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఐ ఎన్ టి ఎస్ ఓ ద్వారా ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి మొదటి బహుమతి విజేతలకు ట్యాబ్స్,రెండవ బహుమతి స్మార్ట్ వాచీలు, మూడవ బహుమతి రెడ్ బోల్ట్ బ్యాగ్స్,నాలుగవ బహుమతి స్పోర్ట్స్ వాచీలు, ఐదవ బహుమతి లంచ్ బాక్సులను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

# చిలకలూరిపేట పురపాలక కార్యాలయంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14: చిలకలూరిపేట: పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీం ముఖ్యఅతిథిగా పాల్గొని, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రగతిలో అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికే కాకుండా, దేశంలోని ప్రతి పౌరుడి హక్కుల కోసం ఆయన నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. మహిళలకు ఓటు హక్కు కల్పించడంలో అంబేడ్కర్ పాత్ర చిరస్మరణీయమని , కార్మికుల హక్కుల కోసం ఆయన తీసుకొచ్చిన 'లేబర్ యాక్ట్' నేటికీ ఎంతో మందికి రక్షణగా నిలుస్తోందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ఆయన అందించిన ఫలాలు వర్ణనాతీతమని, అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అబ్దుల్ రహీం ఆయన తెలిపారు.

వీరితోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ ఉద్యోగస్తులు, సచివాలయ అడ్మిన్లు, కాంట్రాక్టర్లు, తదితరులు ఉన్నారు.

# శుద్ధమైన నీరు -- విద్యార్థుల ఆరోగ్యానికి బలమైన అడుగు

సేవా భావంతో ముందడుగు... పిల్లల కోసం స్వచ్ఛమైన తాగునీరు
నరసరావుపేట ఎస్‌బీఐ సేవా సంస్థ ఆధ్వర్యంలో








నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 14:నగిరికల్లు మండలం చల్లాపల్లి తండాలోని ఎంపీపీ పాఠశాలకు వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఆర్.ఓ తాగునీటి శుద్ధి యంత్రాన్ని విరాళంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమం నరసరావుపేట ప్రాంతీయ బ్యాంకు కార్యాలయం సహకారంతో, ఎస్‌బీఐ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాంతీయ నిర్వాహకులు పి. రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండటంవారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమని అయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం ప్రతినిధులు కె. ప్రదీప్, డి. విజయ్ కుమార్, ఆర్. పెద్దబాబు నాయక్ ముందుండి ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. బాజీ వలి మరియు ఉపాధ్యాయులు షేక్ షరీఫ్ బ్యాంకుఅధికారులకు,సేవా సభ్యులకుకృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, సేవా సంఘ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కారంపూడిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పేదవారికి నిత్యవసర సరుకులు, దుస్తులు పంపిణీ




పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ :-- 14 కారంపూడి పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కార్డ్స్ సంస్థ బాల బాట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదవారికి నిత్యవసర సరుకులు మరియు దుస్తులు పంపిణీ చేశారు. మొత్తం ఐదుగురు లబ్ధిదారులకు ఈ సహాయం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఏసీఓ శివా నాయక్ సమన్వయంతో నిర్వహించగా, ముఖ్య అతిథిగా సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్ నాథ్ పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్య అతిథి పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కాలే రాంబాబు, గంగా నాగేశ్వరరావు, సిగినం పవన్, చేజెర్ల ఆది నారాయణ, మెల్లపాటి తిరుపతిరావు, దాసు, దర్శి కృష్ణ మరియు కార్డ్స్ సురక్ష వాలంటీర్ తాళ్లూరి సురేష్ చందు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఎడ్లపాడులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి ...ఏడుగురు అరెస్ట్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 14: ఎడ్లపాడు: మండల పరిధిలోని గ్రామ శివారులో జూదం నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,600 నగదును స్వాధీనం చేసుకున్నారు.

# పెదపులివర్రు లో అంబేద్కర్ జయంతి వేడుక.




భట్టిప్రోలు పెన్ పవర్, ఏప్రిల్, 14: భట్టిప్రోలు మండలం పెదపులివరు గ్రామంలో 135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగినాయి.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఆవె మాట్లాడుతూ భారతదేశానికి స్వేచ్ఛ స్వతంత్రం సౌభ్రతత్వ భావాలను పరిచయం చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ఆయన ప్రపంచ పరిణామానికి ఆయువు పోసిన జ్ఞాని అని ఆకాశపు అంచులు దాటిన కీర్తి పతాక వ్యక్తి అని ప్రశంసించారు. ఆయన వేసిన బాటలో నడుస్తూనే దళితులు అణగారిన వర్గాల వారు ఐటీ రంగంలో ఐఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో ఎదుగుతున్నారని సామాజిక అడ్డంకులు ఎదుర్కొంటూ అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారని అంబేద్కర్ అనే అక్షరం ఒక అను విచ్ఛేదన కేంద్రం అని తెలియపరిచారు కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ఇంగ్లాండ్ నుండి జర్మనీ వరకు ఆయన విగ్రహం లేని ఖండం లేదని పేర్కొన్నారు అంబేద్కర్ ఒక్కొక్క సందర్భంలో ప్రతివాదిగా విప్లవకారుడిగా పోరాట వీరుడు గా రాజనీతి వాదిగా మనకు స్ఫూర్తిని ఇచ్చాడని ఆయన జీవితమే మనకు అధ్యయన కేంద్రం అని తెలియజేశారు. ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లు

**కడప, ఏప్రిల్ 14, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. గతంలో 20 కస్టర్లు ఏర్పాటు చేయగా.. వాటికి తోడు మరో 30 కలిపి మొత్తం 50 రానున్నాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల్ని కేంద్రానికి కూడా పంపింది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో భూముల్ని కూడా గుర్తించారు అధికారులు. ఆంధ్రప్రదేశ్ మీదుగా కేంద్రం మూడు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తోంది. విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మొదటి దశ పనులు ముగింపు దశకు చేరాయి. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నోడ్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. హైదరాబద్-బెంగళూరు కారిడార్ పరిధిలోని అనంతపురం, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ మూడు కారిడార్ల వెంట 20 ఇండస్ట్రియల్ కస్టర్లను ప్రభుత్వం అభివృద్ధం చేసింది. వీటితో పాటుగా మరో 30 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట 30 ఇండస్ట్రియల్ కస్లర్టలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 20 క్లస్టర్లకు ఈ 30 కలిపితే 50 క్లస్టర్లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన ఈ 30 క్లస్టర్ల కోసం అధికారులు దాదాపు 1.31 లక్షల ఎకరాల భూమిని కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్లు.. శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్నం జిల్లాలో 4, కృష్ణాలో 1, గుంటూరు జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 5, చిత్తూరు జిల్లాలో 4, అనంతపురం జిల్లాలో 3, శ్రీసత్యసాయి జిల్లాలో 1, కడప జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 1, ప్రకాశం జిల్లాలో 2 ఉన్నాయి. ఈ ఇండస్ట్రియల్ క్లస్టర్లను పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాష్ట్రాలకు కనెక్ట్ చేసేలా ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట దాదాపు 74,583 ఎకరాల ముంపు భూముల్ని గుర్తించి వాటిలో 27వేల ఎకరాలను సేకరించారు. తీర ప్రాంతం వెంట దాదాపు 56,608 ఎకరాలు అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. ఇప్పటికే 36వేల434 ఎకరాలను సేకరించింది. ముంపు ప్రాంతాల్లో 15.. తీర ప్రాంతం వెంట మరో 15 క్లస్టర్లు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ భూముల్ని ఇండస్ట్రియల్ క్లస్టర్ల కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా మారిటైంకు సంబంధించిన పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుపై ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు.. కేంద్రం అవసరమైన నిధులు కేటాయించనుండగా.. కొంత వాటాను ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రాజకీయ ప్రత్యర్థులు... వ్యాపారంలో మిత్రులు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 14, పెన్ పవర్:** ధికార టిడిపిలో మీలాఖత్ రాజకీయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు వైసీపీకి చెందిన మాజీ నాయకులతో చేతులు కలిపి పలు వ్యాపారాలు చేస్తున్నట్టు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్లాంటి రాజకీయాలను సహించేది లేదని కూడా ఆయన తేల్చి చెప్పారు. అంతేకాదు ప్రస్తుతం తెరమీదకు వచ్చిన అనేక అంశాలను ఆయన ప్రస్తావిస్తూ భవిష్యత్తులో ఇట్లాంటి రాజకీయాలు చేసే వారిని పక్కన పెడతానని కూడా హెచ్చరించారు. ఈ పరిణామం టిడిపిలో తీవ్ర చర్చనీయాంసంగా మారింది. అలాగని చంద్రబాబు చెప్తున్నట్టుగా ఇప్పటికి ఇప్పుడు వైసీపీ నాయకులను వదిలేసే పరిస్థితి కనిపించడం లేదు. ఉదాహరణకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో వైసిపి మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మద్యం వ్యాపారం చేస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి తెలియకుండా చక్రం తిప్పుతున్నారని వార్తలు వచ్చాయి. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రైస్ మిల్లింగ్ వ్యాపారంలో కూడా వైసీపీకి చెందిన మాజీ మంత్రులు నేతలతో నాయకులు మిలాఖత్ అయ్యారని ప్రభుత్వానికి సమాచారం చేరిందిఅలాగే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా వైసీపీ మాజీ మంత్రితో కలిసి కొందరు టిడిపి ఎమ్మెల్యేలు వ్యాపారం చేస్తున్నారని సమాచారం. ఇక ఉత్తరాంధ్రలోనూ ఇటువంటి రాజకీయాలకు కొదవ లేకుండా పోయింది. మొత్తంగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు చెబుతున్న దానికి భిన్నంగా కొందరు నాయకులు అడుగులు వేస్తున్నారు. అయితే ఇలాంటి సందర్భంలో వివాదాలు వచ్చినప్పుడు మాత్రమే నాయకుల పేర్లు బయటకు వస్తున్నాయి. మిగిలిన చోట్ల సర్దుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల విశాఖపట్నంలో ఓ కీలక కంపెనీకి భూములు సేకరించే అంశం వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వైసిపి నేత సహాయం తీసుకుని రైతులను ఒప్పించిన వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. అయితే ఇది మంచి పరిణామం కాబట్టి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టించుకోలేదు. అయితే తర్వాత కాలంలో ఏ మాజీ మంత్రితో చేతులు కలిపి భూములు ఇప్పించారో అదే మాజీ మంత్రితో కలిసి ఇసుక వ్యాపారంలో సదరు టిడిపి నాయకులు పనిచేస్తున్నారని తెలిసి పార్టీ అధిష్టానం విస్మయానికి గురైంది. దీంతో అటు ఎవరిని ఏమీ అనలేక ఇటు సమర్థించుకోలేక క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులపై పార్టీ అంతర్మథనం చెందుతోంది. ఇది ఎన్నాళ్లు కొనసాగుతుందనేది చూడాలి.

## కాశీ యాత్రలో గాయపడ్డ బి. యాలేరు గ్రామస్తులు

**అనంతపురం పెన్ పవర్:** కాశీ యాత్రలో గాయపడ్డ బి. యాలేరు గ్రామస్తులు

అనంతపురం కాశీ యాత్రకు వెళ్లిన ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన పలువురు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించి.. వారికి మెరుగైన వైద్యం అందించి స్వస్థలానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన 48మంది గ్రామస్తులు బస్సులో కాశీయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో భాగంగా కాశీ గోపిగంజ్ టోల్గేట్ కి 59 కిలోమీటర్ల దూరంలో ఒక రోడ్డు ప్రక్కన వంట చేసుకునేందుకు బస్సును ఆపారు. రోడ్డుకు చాలా దూరంలో వంట చేసుకుంటుండగా.. ఒక టిప్పర్ వాహనం వేగంగా వచ్చి బస్సును ఢీకొంది. బస్సు సమీపంలో వంట చేస్తున్న వారిపై దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని గోపీగంజ్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న

వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. అక్కడున్న యాత్రికులతో మాట్లాడి ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ దృష్టికి ఈ ప్రమాద ఘటనను తీసుకెళ్లి..

బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారిని స్వస్థలాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కూడా వెంటనే స్పందించి తన మిత్రుడైన అక్కడి జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారని కేవలం 7 మందికి మాత్రమే గాయాలైనట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. వారిని స్వస్థలానికి తీసుకొచ్చే విధంగా అన్ని చర్యలు

తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామస్తులు కానీ వారి బంధువులు కానీ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కాశీ ప్రయాణానికి వెళ్లిన వారంతా సురక్షితంగా ఉన్నట్లు సునీత తెలిపారు.

## మృత్యువు అంచున ఉన్న వ్యక్తికి పునర్జన్మనిచ్చిన 'ఖాకీ' హీరోలు

**బాన్సువాడ, ఏప్రిల్ 13: పెన్ పవర్:** బాన్సువాడ పట్టణంలో సోమవారం నాడు ఒక ఉత్కంఠభరితమైన సంఘటన చోటుచేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో తనకు అన్యాయం జరిగిందని మనస్తాపం చెందిన గూడెం గల్లికి చెందిన రంగరి వెంకటి (55), ఆత్మహత్యే శరణ్యమని భావించి ఉరి వేసుకునే ముందు డయల్ 100కు సమాచారం అందించారు. క్షణాల్లో స్పందించిన పోలీసులు మృత్యువుతో పోరాడుతున్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు. సమాచారం అందిన వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది రంగంలోకి దిగారు. స్థానికుల సహాయంతో ఖచ్చితమైన చిరునామాను సేకరించిన పోలీసులు, లోపల గడియ పెట్టుకున్న తలుపులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పగలగొట్టారు. అప్పటికే వెంకటి ఉరి వేసుకొని కొన ఊపిరితో వేలాడుతుండటం గమనించి, తక్షణమే అతడిని కిందికి దించి ప్రాథమిక చికిత్స

అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వైద్య సాయం అందడంతో బాధితుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. విధి నిర్వహణలో అత్యంత సాహసాన్ని, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రాణాలను కాపాడిన పోలీసు కానిస్టేబుల్ డి. నవీన్ మరియు హోంగార్డ్ రాములులను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

## నెక్లెస్ రోడ్లో గ్రూప్-1 ఆఫీసర్స్ సెక్లాథాన్ కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో సెక్లాథాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శాంతికుమారి, జీహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్, కోర్సు డైరెక్టర్ అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి గ్రూప్ ఆఫీసర్స్ సెక్లాథాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైజింగ్ తెలంగాణ నినాదం వ్యాప్తి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకుఅవగాహన కల్పించాలనే ఆలోచనతో గ్రూప్-1 ఆఫీసర్స్ సైక్లాథాన్ నిర్వహించారు. ఈ సైక్లాథాన్ లో 200 మంది గ్రూప్-1 ట్రైనింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## కాలువలోకి దూసుకుపోయిన కారు ప్రయాణికులు సురక్షితం

**తిరుపతి పెన్ పవర్:** ఆగి ఉన్న ఆటోను ఢీకొనికారు మురికి కాలువలోకి చొచ్చుకెళ్ళింది. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నై హాస్పిటల్ ఎదురుగా ఘటన జరిగింది. ఒక ఓ హిజ్రా ను పెళ్లి చేసుకొని జీవిస్తున్న భార్యాభర్తలు మద్యం మత్తులో డ్రైవ్ చేయడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదం నుండి బయటపడ్డ ఇరువురు సురక్షితంగా వున్నారు.

# మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం
# కేబినెట్ మార్పు చేర్పుల సమీకరణాలు

**విజయవాడ, ఏప్రిల్ 14, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులపై ప్రదర్శిస్తున్న అసహనం కేవలం పరిపాలనాపరమైన కోపమే కాకుండా, రాబోయే భారీ రాజకీయ మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఇటీవలి కేబినెట్ సమావేశంలో కేబినెట్ అజెండా మీడియాకు లీక్ అవ్వడంపై ఆయన స్పందించిన తీరు, మంత్రుల పనితీరుపై ఆయన ఇస్తున్న రేటింగ్స్.. త్వరలోనే ఏపీ మంత్రివర్గంలో మార్పుచేర్పులు ఉండబోతున్నాయనే అంచనాలను బలపరుస్తున్నాయి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో, అజెండాలోని కీలక అంశాలు అధికారికంగా వెల్లడించక ముందే మీడియాలో రావడంపై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన దివంగత ఎన్టీఆర్ హయాంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేశారు. బడ్జెట్ వివరాలు లీక్ అయినందుకు ఎన్టీఆర్ మొత్తం మంత్రివర్గాన్నే రద్దు చేసిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. గోప్యత పాటించలేని మంత్రులు ఉంటే ఎంత, లేకపోతే ఎంత అని నిలదీశారు. ఇది మంత్రులకు ఇచ్చిన ఆఖరి హెచ్చరికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తోంది . సాధారణంగా చంద్రబాబు తన గత అనుభవాల దృష్ట్యా, ప్రభుత్వం సగం కాలం పూర్తి చేసుకునే సమయానికి మంత్రుల పనితీరుపై ఒక సమగ్ర నివేదిక సిద్ధం చేస్తారు. ప్రస్తుతం మంత్రుల గ్రాఫ్, ప్రజల్లో వారి ఇమేజ్, శాఖలపై పట్టు వంటి అంశాలను ఆయన నిశితంగా గమనిస్తున్నారు. ఎవరైతే ఆశించిన స్థాయిలో పని చేయడం లేదో, వారిని తప్పించి కొత్త రక్తానికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. రాబోయే మూడు నాలుగు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను



సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న బాబు, పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు సమర్థులైన నేతలకు మంత్రి పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు. కేబినెట్ అజెండాను కూడా ముందస్తుగా చదువుకోకుండా వస్తున్న మంత్రులపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల సమయానికి ప్రజల్లో మంచి మైలేజ్ ఉన్న నేతలతో కూడిన కొత్త టీమ్ ను రంగంలోకి దించే అవకాశం ఉంది. అజెండా కాపీలు ఎవరు లీక్ చేస్తున్నారో, ఏ మంత్రులు మీడియా ప్రతినిధులతో అతిగా సాన్నిహిత్యం నెరుపుతున్నారో తనకు తెలుసని చంద్రబాబు సంకేతాలిచ్చారు. ఇది మంత్రులలో ఒక రకమైన భయాన్ని కల్పించింది. కేవలం లీకులే కాకుండా, శాఖా పరమైన నిర్ణయాల్లో జాప్యం, కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వంటివి కూడా బాబు అసహనానికి కారణమయ్యాయి. ఈసారి మంత్రివర్గ మార్పుల్లో నారా లోకేష్ మార్క్, అలాగే కూటమి ధర్మం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు కూడా కీలకం కానున్నాయి. యువ నేతలకు ప్రాధాన్యత పెంచడం, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడం ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వంటి అంశాల ఆధారంగా కొత్త మంత్రుల ఎంపిక ఉండవచ్చు. పనితీరు బాలేని సీనియర్లను పార్టీ బాధ్యతలకు పరిమితం చేసి, చురుకైన వారిని కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం మెండుగా ఉంది. చంద్రబాబు సీరియస్ లుక్ వెనుక ఒక పెద్ద క్లీనింగ్ ప్రాసెస్ దాగి ఉందని అర్థమవుతోంది. పరిపాలనలో క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారినైనా తప్పిస్తాననే సందేశాన్ని ఆయన బలంగా పంపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపే లేదా రెండేళ్ల పాలన ముగిసిన వెంటనే ఏపీ కేబినెట్‌లో భారీ మార్పులు జరగడం దాదాపు ఖాయమని చెప్పవచ్చు.

# వైసీపీ సెంటిమెంట్ వర్కౌటవుతుందా

**నెల్లూరు, ఏప్రిల్ 14, పెన్ పవర్:**
సీపీ సెంటిమెంట్ తో జనం ముందుకు వెళుతుంది. అది ఎంత వరకూ సక్సెస్ అవుతుందో తెలియదు కానీ... ప్రాంతాల వారీగా వైసీపీ ఆ ప్రాంత ప్రధాన సమస్యలపై ఉద్యమం చేస్తూ తిరిగి పుంజుకోవాలని చూస్తుంది. చూసేందుకు ఇది మంచి స్ట్రాటజీలాగే కనిపిస్తుంది. దీంతో ఆ ప్రాంత నేతలు బయటకు వస్తున్నారు. అలాగే ప్రజల్లోకి కూడా పార్టీ బలంగా వెళ్లగలుగుతుంది. అంటే రెండు రకాలుగా పార్టీకి ప్రయోజనమేనని అంటున్నారు. జగన్ నిర్దేశించిన మేరకు ఇటు రాయలసీమలోనూ, అటు ఉత్తరాంధ్రలోనూ వేర్వేరు సమస్యలపై వైసీపీ పోరాటం చేయడం రానున్న ఎన్నికల్లో తమకు కలసి వస్తుందని వైసీపీ గట్టిగా భావిస్తుంది. ఉత్తరాంధ్రలో ఇటీవల మూలాపేట పోర్టు నిర్మాణాన్ని నిలిపివేయడంపై వైసీపీ నేతలు ఆందోళనకు దిగారు. తాము అధికారంలో ఉండగా 70 శాత పనులు పూర్తి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూలాపేట పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిధులన్నీ అమరావతి నిర్మాణానికే ఖర్చు పెడుతుందని సెంటిమెంట్ ను ఆ ప్రాంత ప్రజల్లో కలిగించేలా నేతలు మాట్లాడారు. నిధులన్నీ ఒక్క ప్రాంతానికే ఖర్చు చేస్తే మిగిలిన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని వారు ప్రశ్నిస్తూ గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో కోల్పోయిన పట్టును తిరిగి సంపాదించే పనిలో వైసీపీ పడిందని భావించాలి. మరొకవైపు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైసీపీ ఇటీవల ఆందోళనకు దిగింది. తెలంగాణ ప్రభుత్వం



ఒత్తిడికి సీమ ప్రాంత ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ సీమలోని అన్ని జిల్లాల్లో సభలను, సమావేశాలను, ఆందోళనలను నిర్వహిస్తున్నారు. అన్నీ ఒకే చోట కేంద్రీకరిస్తూ, చివరకు రైతుల ప్రయోజనాలను కూడా పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు జనంలోకి వెళుతున్నారు. ఇలా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వేర్వేరు సమస్యలపై ప్రజల్లోకి వెళుతూ ఆందోళనలు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందో చూడాలి.

# సింగపూర్ ట్రైనింగ్ మంత్రులు

**విజయవాడ, ఏప్రిల్ 14, పెన్ పవర్:**
ఈ నెల 21 నుంచి 27 వరకు తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో పర్యటిస్తారు. తొమ్మిదిమంది మంత్రుల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, వ్యవయసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్ బీశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ తొమ్మిది మంత్రులతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి సీనియర్ అధికారులు కూడా సింగపూర్ వెళ్లబోతున్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సుపరిపాలన, ప్రజలకు మెరుగైన సేవలతో పాటుగా ఇతర అంశాలపై నైపుణ్యాలు పెంచుకునేందుకు శిక్షణ కోసం మంత్రులు సింగపూర్ వెళ్లబోతున్నారు. ఈ పర్యటనలో మంత్రులకు ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై శిక్షణ ఉంటుంది. ఈ తొమ్మిదిమంది మంత్రులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ ఇచ్చే లీడ్ ట్రైనర్లుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047 విజన్ అమలులో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మొదటిరోజు మంత్రులకు నేషనల్ ఫస్ట్ అంశంపై శిక్షణ ఉంటుంది.. ఈ అంశంపై నిపుణులు వివరిస్తారు. రెండో రోజు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు దగ్గరయ్యే అంశంపై ట్రైనింగ్ ఉంటుంది. మూడో రోజు అత్యవసర పరిస్థితులు ఎదురైతే.. ఆ సంక్షోభాలను ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఉంటుంది. నాలుగో రోజు డిజిటల్ గవర్నమెంట్, సాంకేతిక పరిజ్ఞానం అమలుపై ట్రైనింగ్ ఇస్తారు. ఐదో రోజు ఆర్థిక వృద్ధిపై శిక్షణ ఉంటుంది.. ఆరో రోజు పొలిటికల్ రెస్పాన్సిబులిటీ, ప్రజల్లో నమ్మకం కలిగించే అంశంపై ట్రైనింగ్ ఇస్తారు. ఏడో రోజు యాక్షన్ ప్లాన్‌పై చర్చిస్తారు.. ఆ రోజుతో సింగపూర్‌లో ఏపీ మంత్రుల శిక్షణ ముగుస్తుంది.

# ఐపీఎల్ ఆటగాడిపై రెండేళ్ల నిషేధం విధించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు

## ఐపీఎల్ కోసం పీఎస్ఎల్‌ను వీడిన బ్లెస్సింగ్ ముజరబానీ

## జింబాబ్వే పేసర్‌పై రెండేళ్ల పాటు పీసీబీ నిషేధం

## పీఎస్ఎల్‌లో ఆడాల్సి ఉండగా కేకేఆర్ జట్టుకు మారిన వైనం

## ఒప్పంద ఉల్లంఘన కారణంగానే ఈ చర్యలన్న పాక్ బోర్డు

## కేకేఆర్ తరఫున ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడిన ముజరబానీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ కోసం, పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)కు చివరి నిమిషంలో దూరమైన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కఠిన చర్యలు తీసుకుంది. పీఎస్ఎల్‌లో రెండేళ్ల పాటు ఆడకుండా అతనిపై నిషేధం విధిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి, 29 ఏళ్ల ముజరబానీ ఐపీఎల్, పీఎస్ఎల్ వేలంలో అమ్ముడుపోలేదు. అయితే, పీఎస్ఎల్ ఫ్రాంచైజీ ఇస్లామాబాద్ యునైటెడ్ అతడిని రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా తీసుకుంది. కానీ, అదే సమయంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కూడా ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో అతడిని జట్టులోకి తీసుకుంటున్నట్టు ప్రకటించింది. దీంతో ముజరబానీ పీఎస్ఎల్ కాకుండా ఐపీఎల్‌లో ఆడేందుకే మొగ్గు చూపాడు. ఈ పరిణామంపై క్రమశిక్షణ చర్యలు చేపట్టిన పీసీబీ, ముజరబానీపై రెండేళ్ల నిషేధం విధించింది. ఒప్పందాలను ఉల్లంఘించడం, క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించింది. పీఎస్ఎల్ ప్రతిష్ఠను, వృత్తిపరమైన వాతావరణాన్ని కాపాడేందుకే ఈ కఠిన చర్యలు అవసరమని పేర్కొంది. గత ఏడాది కూడా ఇలాగే ప్రవర్తించిన కార్బిన్ బాష్‌పై పీసీబీ ఏడాది పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, ముజరబానీ ఇప్పటికే కేకేఆర్ తరఫున రెండు మ్యాచ్‌లు ఆడాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ముజరబానీతో పాటు స్పెన్సర్ జాన్సన్, దసున్ షనక కూడా పీఎస్ఎల్ ఒప్పందాలను వదులుకుని ఐపీఎల్‌లో చేరారు. వీరిపై పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# ఇలా చేస్తే సంజును త్వరగా ఔట్ చేయొచ్చు..! కేకేఆర్‌కు బ్రహ్మాస్త్రం అందించిన ఇర్ఫాన్ పఠాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 19లో భాగంగా మంగళవారం (ఏప్రిల్ 14) చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తలపడనున్నాయి. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ స్టార్ట్ కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు అందరి కళ్లు చెన్నై స్టార్ ప్లేయర్ సంజు శాంసన్?పైనే ఉన్నాయి. ఈ సీజన్‌ను పేలవంగా ఆరంభించిన సంజు ఢిల్లీ క్యాపిటల్స్?పై సెంచరీతో చెలరేగి తన సత్తా ఏంటో మరోసారి చూపించాడు. చెటా? సెంచరీతో ఈ సీజన్‌లో చెన్నై తొలి విజయాన్ని నమోదు చేసింది. సెంచరీతో తిరిగి ఫామ్‌లోకి వచ్చిన సంజు శాంసన్‌ను కట్టడి చేసేందుకు కేకేఆర్ ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలో సంజును త్వరగా ఎలా ఔట్ చేయొచ్చొ కేకేఆర్‌కు సలహా టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్. కేకేఆర్ స్టార్ స్పిన్నర్ సునీల్ నరైన్ బౌలింగ్‌లో ఆడటానికి సంజు ఇబ్బంది పడతాడని.. నరైన్ బౌలింగ్‌లో ఇప్పటికే అతడు మూడు సార్లు ఔట్ అయ్యాడని గుర్తు చేశారు. నరైన్ బౌలింగ్?లో సంజు దాదాపు 80 బంతులు ఎదుర్కొగా స్ట్రైక్ రేట్ కేవలం 80 మాత్రమే ఉందని అతని బలహీనతను బయటపెట్టాడు. నరైన్ బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడేందుకు కూడా శాంసన్ ఎక్కువగా రిస్క్ చేయడని పేర్కొన్నారు. ఇవాళ్టి మ్యాచులో కేకేఆర్ నరైన్‌ను ఎంత తొందరగా బౌలింగ్‌కు తీసుకువస్తే శాంసన్‌ను అంత త్వరగా ఔట్ చేయొచ్చని సూచించాడు. అయితే, చెపాక్ పిచ్‌పై బౌన్స్ ఎక్కువగా ఉండటంతో బ్యాటర్లు భారీ స్కోర్లు చేసే అవకాశం ఉందని.. మరీ సంజు ఎలా ఆడతాడో చూడాలన్నారు ఇర్ఫాన్. ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్ ఫుల్ జట్లుగా పేరున్న చెన్నై, కోల్‌కతా ఈ సీజన్‌ను అతి దారుణంగా ఆరంభించాయి. ఇరు జట్లు ఆడిన తొలి మ్యాడు మ్యాచుల్లో ఓటమి పాలయ్యాయి. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని సీఎస్‌కే నాలుగో మ్యాచ్‌లో ఎట్టకేలకు డీసీపై విజయం సాధించాయి టోర్నీలో బోణీ కొట్టింది. ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడు ఓడిపోగా.. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అవడంతో ఈ టోర్నీలో కేకేఆర్ ఇంకా విజయాల ఖాతా తెరవలేదు. దీంతో చెన్నైపై గెలిచైనా బోణీ కొట్టాలని కేకేఆర్ భావిస్తోంది.

# ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్.. SRHలోకి ఎలా వచ్చారో తెలుసా..? అంతా వరుణ్ ఆరోన్ పుణ్యమే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ IPL సీజన్‌లోనే ఓటమి ఎరుగని జట్టుగా పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో ఉన్న RR జట్టుకు SRH టీం ఓటమి రుచి చూపించింది. రాజస్తాన్ రాయల్స్ ఓడిపోయినా పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలోనే కొనసాగుతుండొచ్చు. కానీ.. ఓడిన తీరు మాత్రం రాజస్తాన్ అభిమానులను పీడ కలలా వెంటాడుతుందని చెప్పక తప్పదు. అందుకు.. కారణం.. ఇద్దరు SRH బౌలర్లు. ఆరంభ మ్యాచ్‌తోనే SRH పేసర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ RR బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ఐపీఎల్ మ్యాచ్ ఫస్ట్ ఓవర్లోనే మూడు వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా ప్రఫుల్ హింగే రికార్డుకెక్కాడు. మొత్తం నాలుగు వికెట్లు తీసి ఔరా అనిపించాడు. సాకిబ్ హుస్సేన్ కూడా 4 వికెట్లు తీసి శభాష్ అనిపించాడు. ఈ ఇద్దరు బౌలర్లు వజ్రాలే కానీ ఈ వజ్రాలను వెలికితీసి సాన పట్టింది మాత్రం ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్. అసలు.. ఈ ఇద్దరి బౌలర్లను SRH వేలంలో చెరో రూ.30 లక్షలకు కొనడానికి కూడా కారణం ఇతనే. గత డిసెంబర్‌లో జరిగిన వేలంలో తన పట్టుదల వల్లే ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఈ ఇద్దరు బౌలర్లను రూ. 30 లక్షలకు తీసుకోవడానికి అంగీకరించిందని ఆరోన్ కూడా చెప్పారు. అంతేకాదు.. ప్రఫుల్ హింగే జర్నీలో ఆరోన్ కీలక పాత్ర పోషించాడు. విదర్భకు చెందిన 24 ఏళ్ల హింగే.. 10 రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడి, ఐపీఎల్‌లో అరంగేట్రం చేయడానికి ముందు కేవలం ఒకే ఒక టీ20 మ్యాచ్ ఆడాడు. ఆ సమయంలోనే ప్రఫుల్ హింగే కెరీర్ కోలుకోలేని మలుపు తిరిగింది. హింగే బౌలింగ్ కెరీర్‌కే ముప్పు తెచ్చే గాయం అయింది. అతని క్రికెట్ కెరీర్ ముగిసిపోయిందని కుటుంబం కూడా ఫిక్స్ అయిపోయింది. ఆ సమయంలోనే ప్రఫుల్ హింగేకు వరుణ్ ఆరోన్ అండగా నిలిచాడు. గాయం నుంచి కోలుకునే దిశగా హింగేలో ఆత్మ స్థైర్యాన్ని నింపాడు. అసలైన కెరీర్ ఇప్పటి నుంచే మొదలైందని.. ప్రఫుల్‌కు గురువులా మారి బౌలింగ్‌లో అన్ని రకాల టెక్నిక్స్ నేర్పించాడు. ఫలితమే SRH మ్యాచ్‌లో ప్రఫుల్ హింగే అద్భుత ప్రదర్శన. సాకిబ్ హుస్సేన్ బౌలింగ్ కెరీర్ కూడా వరుణ్ ఆరోన్ వల్లే అనుకోని మలుపు తిరిగింది. SRH టీంలోకి ఫాస్ట్ బౌలర్ల కోసం వరుణ్ ఆరోన్ అన్వేషిస్తున్న క్రమంలో.. MRF అకాడమీలో సాకిబ్‌ను గుర్తించి.. అతని బౌలింగ్ ను వరుణ్ ఆరోన్ గమనించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఉత్తర ప్రదేశ్‌పై వేసిన పదునైన స్పెల్‌తో షకీబ్ మళ్ళీ ఆరోన్ కంట్లో పడ్డాడు. సాకిబ్‌ను SRH జట్టులోకి తీసుకోవాలని మేనేజ్‌మెంట్ దగ్గర మొండిగా పట్టుబట్టి మరీ సాకిబ్ ను బేస్ ప్రైస్ 30 లక్షలకు ా=ు జట్టులోకి తీసుకునేలా చేశాడు. సాకిబ్‌పై వరుణ్ ఆరోన్ పెట్టుకున్న నమ్మకం వృధాగా పోలేదు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 4 వికెట్లు తీసి సాకిబ్ హుస్సేన్ దుమ్ములేపాడు.



# జాన్వీ లుక్: ఆ నడుము మడతలో దాగిన హొయలు





నేటితరం కథానాయికల్లో జాన్వీ కపూర్ ఒక తిరుగులేని -షో స్టాపర్-గా దూసుకుపోతోంది. ఫ్యాషన్ సెన్స్ విషయంలో ఈ బ్యూటీని కొట్టేవాళ్లే లేరని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైట్ అండ్ వైట్ ఫ్రాక్ లుక్ లో జాన్వీ ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోజులతో కుర్రకారులో గుబులు పుట్టిస్తోంది. పట్టీల ఫ్రాకులో జాన్వీ నడుము మడతలు నిజంగా గుబులు పుట్టిస్తున్నాయి.. జాన్వీ ఫోజులు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

కెరీర్ ప్రారంభంలో -ధడక్- సినిమాతో వెండితెరకు పరిచయమైనప్పుడు జాన్వీ నటన - లుక్స్ గురించి నెగటివ్ కామెంట్స్ చేసిన వారు కూడా ఇప్పుడు తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌కి ఫిదా అయిపోతున్నారు. కాలక్రమేణా గ్లామర్‌ను మెరుగుపరుచుకుంటూ ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. బికినీలో ఘాటైన పోజులు ఇచ్చినా.. స్విమ్ సూట్‌లో మెరిసినా లేదా స్టైలిష్ బ్లేజర్‌లో ప్రొఫెషనల్ లుక్‌లో కనిపించినా జాన్వీ శైలి అద్భుతంగా ఉంటుంది. కేవలం వెస్ట్రన్ దుస్తుల్లోనే కాకుండా.. సాంప్రదాయక చీరకట్టులోనూ జాన్వీ అచ్చమైన భారతీయ నారిలా కనిపిస్తుంది. అటు మోడ్రన్ గ్లామర్.. ఇటు డివోషనల్ లుక్.. ఇలా ఏ వేషధారణలోనైనా జాన్వీ ఒదిగిపోయే తీరు అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పరిచయం చేస్తూ మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకుంటోంది. ఈ వైట్ ఫ్రాక్ లుక్ కూడా జాన్వీలోని గ్లామర్ కోణాన్ని మరోస్థాయికి తీసుకెళ్లింది. ప్రస్తుతం జాన్వీకపూర్ టాలీవుడ్‌లోనూ సత్తా చాటుతోంది. -దేవర- సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన -పెద్ది- (బుచ్చిబాబు సానా చిత్రం)లో నటిస్తోంది. ఈ భారీ ప్రాజెక్టులో జాన్వీ పాత్ర ఎలా ఉండబోతోందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ చిత్రంలో జాన్వీ ఒక విభిన్నమైన గ్లామరస్ రోల్‌లో కనిపిస్తుందని సమాచారం. జాన్వీ గ్లామర్ యాటిట్యూడ్ కి మెగా ఫ్యాన్స్ కిల్ అవ్వడం ఖాయం. గ్లామర్ ఎలివేషన్ టాలెంట్ తో పాటు తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో సౌత్ - నార్త్ సినీ ఇండస్ట్రీలను జాన్వీ ఏకకాలంలో ఏలేస్తోంది. వైట్ డ్రెస్‌లో తను షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోలు ఫ్యాషన్ ప్రియులకు ఒక విజువల్ ట్రీట్‌గా నిలిచాయి. ఈ బ్యూటీ తన తదుపరి చిత్రం -పెద్ది-తో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com